



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 03-12-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 72 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులకు
## ఆదాయం పెరగాలని ఆకాంక్ష
### 9,899 గ్రామాల్లో పాలసేకరణ పెంపునకు దోహదం
### 'ఏపీ అమూల్' ప్రారంభించిన సీఎం జగన్




అమరావతి : రాష్ట్రంలో పాడిపరిశ్రమపై ఆధారపడిన రైతులకు లీటర్‌కు అదనంగా ఐదు రూపాయలైనా ఆదాయం పెరగాలని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకోసమే ప్రతిష్ఠాత్మక డెయిరీ సంస్థ అమూల్ భాగస్వామ్యంతో ముందడుగు వేస్తున్నామన్నారు. 'ఏపీ అమూల్' ప్రాజెక్టును సీఎం జగన్ మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఏపీ అమూల్ వెబ్‌సైట్, డ్యాష్ బోర్డును సీఎం ఆవిష్కరించారు.

అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలోని 9,899 గ్రామాల్లో పాలసేకరణ పెంపునకు దోహదపడు తుందన్నారు. రూ.3వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్న అమూల్ సంస్థ, రైతుల వద్ద నుంచి అధిక ధరకు పాలు కొనడం సహా ఏటా పాలమార్కెటింగ్ ద్వారా వచ్చే లాభాన్ని బోనస్‌గా చెల్లిస్తుందని తెలిపారు. ప్రపంచస్థాయి కంపెనీలతో అమూల్ పోటీపడుతోందని.. అమూల్ రాకతో రాష్ట్రంలో పాలసహకార విప్లవం ప్రారంభం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రైవేటు పాలసేకరణ సంస్థలు సైతం పాడిరైతులకు అధిక ధరలు చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. తొలి దశలో చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో పాలసేకరణ చేయనున్నట్లు వివరించారు. దశల వారీగా రూ.6,551 కోట్లతో ఆటోమేటెడ్ పాలసేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం జగన్ వివరించారు.

# పోలవరం ఒక్క అంగుళం కూడా ఎత్తు తగ్గించం

- ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్టు ఒక వరం
- ఎగువున ఉన్న రాష్ట్రాలు ప్రాజెక్టుల ఎత్తును పెంచుతున్నా చంద్రబాబు పట్టించుకోలేదు
- చంద్రబాబు ఐదేళ్ల పాలనలో కేవలం 20శాతం పనులు మాత్రమే జరిగాయి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి : పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఒక వరమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న(1995-2004) సమయంలో పోలవరం గురించి కనీసం ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. ఎగువున ఉన్న రాష్ట్రాలు ప్రాజెక్టుల ఎత్తును పెంచుతున్నా చంద్రబాబు పట్టించుకోలేదని ఆరోపించారు. శాసనసభ శీతాకాల సమావేశల్లో భాగంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. 2004లో దివంగత నేత వైఎస్సార్ సీఎం అయిన తర్వాతే పోలవరం కుడి ప్రధాన కాల్వకు 10,327 ఎకరాలకు భూసేకరణ చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ హయాంలో 86 శాతం కుటి ప్రధాన కాల్వ పనులు జరిగితే.. చంద్రబాబు హయాంలో కేవలం 14శాతం పనులు మాత్రమే జరిగాయని సభలో పేర్కొన్నారు. ఎడమ ప్రధాన కాల్వకు కేవలం 0.89 శాతం భూసేకరణ జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ అనుమతులన్నీ వైఎస్సార్ హయాంలోనే వచ్చాయని తెలిపారు. వైఎస్సార్ హయాంలో కుడి కాల్వ పూర్తికాకపోతే పట్టిసీమ ప్రాజెక్టు ఎలా వచ్చిందని సీఎం జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు గత ఐదేళ్ల పాలనలో కేవలం 20 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంలా మార్చుకున్నారని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే అన్నారని గుర్తిచేశారు. పోలవరంలో రివర్స్ టెండరింగ్ చేస్తే రూ.1343 కోట్లు ప్రభుత్వానికి ఆదా అయ్యిందని సభలో సీఎం జగన్ పేర్కొన్నారు.

అంతకు ముందు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఒక్క అంగుళం కూడా ఎత్తు తగ్గించమని సీఎం స్పష్టం చేశారు. దివంగత నే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా 45.72 మీటర్ల ఎత్తు కచ్చితంగా నిర్మిస్తామని తెలిపారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టు ఆపకూడదని తపన ఉందని, పోలవరం నిర్మాణంలో ఆర్అండ్ఆర్‌పైన ప్రత్యేక దృష్టి పెడతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సభాముఖంగా తెలిపారు.

**9మంది టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్**

వరుసగా మూడో రోజు కూడా అసెంబ్లీ సమావేశాలకు టీడీపీ సభ్యులు అడ్డుపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతుండగా ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యేలు ప్రయత్నించారు. పెద్ద ఎత్తన నినాదాలు చేస్తూ వెల్లోకి దూసుకు



రావడంతో స్పీకర్ తమ్మినేని సీతారాం...తొమ్మిదిమంది టీడీపీ సభ్యులపై ఒకరోజు పాటు సస్పెన్షన్ వేటు వేశారు. అయితే సస్పెండ్ అయిన వారితో పాటు చంద్రబాబు నాయుడుతో సహా మిగతా ఎమ్మెల్యేలు కూడా బయటికి వెళ్లిపోయారు.

**ఏపీ జీవనాడి పోలవరం: బుగ్గన**

ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి అని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

తరువాయి 2లో..

## మూడో రోజూ తెదేపా సభ్యుల సస్పెన్షన్



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడో రోజూ తెదేపా సభ్యులను స్పీకర్ తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుపై చర్చలో సీఎం జగన్ మాట్లాడు తుండగా తెదేపా ఎమ్మెల్యేలు అడ్డుపడు తున్నారని అధికారపక్షం స్పీకర్ దృష్టికి తీసుకెళ్లిం ది. చర్చలో ప్రతిపక్ష నేత చంద్రబాబుకు కావాల్సి నంత సమయం ఇచ్చినా ఉద్దేశపూర్వంగానే తెదేపా సభ్యులు పోడియం వద్ద ఆందోళన చేపడుతున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనా థ్‌రెడ్డి ఆరోపించారు. సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారంటూ 9 మంది ప్రతిపక్ష సభ్యులను ఒక్కరోజు పాటు సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను కోరారు. దీంతో తెదేపా సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్,

తరువాయి 2లో..

## టీడీపీ ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తాం



పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ వాపోయారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలవరం ఎత్తు ఒక మిల్లీ మీటర్ కూడా తగ్గించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలవరం అంచనా వ్యయంలో చంద్రబాబు చేసిన తప్పులను సరిచేసుకుంటూ ముందుకెళ్తున్నామని, ఇప్పటికే ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ రాశామన్నారు. పీపీఏ

తరువాయి 2లో..

## కేసుల భయంతో సరెండర్ అయ్యారు

### పోలవరంపై అసెంబ్లీలో చర్చ
### 22 మంది ఎంపీలు ఏం చేస్తున్నారన్న ప్రతిపక్ష నేత



అమరావతి: వైకాపా ప్రభుత్వం చేతగానితనంతో పోలవరం అంశంలో చాలా సమస్యలు వస్తున్నాయని ప్రతిపక్ష నేత చంద్రబాబు విమర్శించారు. కేసుల భయంతో నిధుల విషయంపై కేంద్రాన్ని అడగలేక సరెండర్ అయ్యారని ఆరోపించారు. శాసనసభ శీతాకాల సమావేశాల్లో భాగంగా మూడోరోజు పోలవరం ప్రాజెక్టుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఎన్నికల

తరువాయి 2లో..

### మహిళా సాధికారతకు
## పాల వెల్లువ తోడ్పాటు
### ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి




విశాఖపట్నం : వ్యవసాయానికి పాడి తోడయినట్లైతే గ్రామీణ మహిళల జీవన స్థితితో పాటు రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ఆయన వై.ఎస్.ఆర్ చేయూత ద్వారా మహిళలకు పశువుల యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. దాంతో పాటు సంస్థ ద్వారా పాల సేకరణ కార్యకలాపాలను కూడా ఆ సంస్థ ఎం.డి సోధి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చేయూత ఆసరా పథకాల క్రింద మహిళలకు ప్రభుత్వం అందించే మొత్తంతో పాడి పశువులను కొనుగోలు చేస్తారని తెలిపారు. పశువుల కొనుగోలు పెంపకం విషయంలో ప్రభుత్వ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇస్తారన్నారు. పాల వెల్లువతో రాష్ట్రంలోని గ్రామాలలో విప్లవాత్మకమైన అభివృద్ధి

తరువాయి 2లో..



## రైతులకు న్యాయం జరిగేలా చూస్తా
### జనసేన అధినేత పవన్ కల్యాణ్



విజయవాడ : నివర్ తుపాను కారణంగా జరిగిన పంటనష్టాన్ని పరిశీలించేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లాలో పర్యటిస్తున్నారు. పార్టీ నేత నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న పవన్‌కు కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. తఅనంతరం కంకిపాడు, పామర్రు తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు భరోసా ఇచ్చేందుకే వచ్చినట్టు చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు ఆర్థిక సాయం వచ్చే కృషి చేస్తామన్నారు. అధైర్య పడొద్దని రైతులకు ధైర్యం చెప్పారు. కంకిపాడు మీదుగా ఉయ్యూరు, పామర్రు, అవనిగడ్డ ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. అనంతరం గుంటూరు జిల్లా వెళ్లనున్నారు.

**పవన్ పర్యటనలో అపశృతి** : పవన్ రాకతో కంకిపాడులో అభిమానుల కోలాహలం నెలకొంది. జనసేనానిని చూసేందుకు అభిమానులు భారీగా తరలిరావడంతో ఉప్పలూరు, పునాదిపాడుల మధ్య ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందు పోలీసులు తంటాలు పడుతున్నారు. ఉయ్యూరు సమీపంలో పవన్ కల్యాణ్ వెంట వెళ్తున్న కార్యకర్తల బైక్‌లు ఢీకొని ప్రమాదం జరిగింది. ముగ్గురు జనసేన కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# పాడి ఉన్న ఇంట సిరులు పంట

## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి

శ్రీకాకుళం : రాష్ట్రంలోని ప్రతీ పాడి రైతుకు అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే విధంగా అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పాడి ఉన్న ఇంట సిరులు పంట అనేది మాటల్లో సరిపోదని, పాడిరైతుకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. ఇందుకు సహకార రంగాలను బలోపేతం చేయాలని, అపుడే మార్కెట్లో కాంపిటేషన్ పెరిగి పాల ధర పెరుగుతుందని ముఖ్యమంత్రి వివరించారు. బుధవారం ఉదయం అమూల్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఒక పాడి రైతు లీటర్ మినరల్ వాటర్ ధరతో పాల ధరను పోల్చడంతో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే లీటరు పాలకు ఖచ్చితంగా రూ.4/-ల కంటే అధిక ఆదాయం వచ్చే విధంగా పాడి రైతులకు మేలు చేస్తామని వాగ్ధానం ఇచ్చామని చెప్పారు. అందులో భాగంగా ప్రతీ పాడి రైతుకు రూ.5/-ల నుండి రూ.7/-ల వరకు మేలు జరిగేలా ప్రపంచ దేశాల్లో 8వ స్ధానంలో ఉన్న అమూల్ సంస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. అమూల్ సౌజన్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పాలను అధిక ధరను చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా అమూల్ కు వచ్చే లాభాలను తిరిగి అక్కాచెల్లెమ్మలకే బోనస్ రూపంలో చెల్లించడం జరుగుతుందని సిఎం స్పష్టం చేసారు. రాష్ట్రంలోని 9,899 గ్రామాల్లో రూ.3వేలకు పైగా పెట్టుబడితో ఆటోమేటెడ్ పాలసేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అక్కా చెల్లెమ్మలు వాళ్ల కాళ్లపై ఆధారపడేలా వై.యస్.ఆర్ చేయూత క్రింద ప్రభుత్వం మల్టీ నేషనల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతిని ముఖ్యమంత్రి గుర్తుచేసారు. రాష్ట్రంలో 4.69 లక్షల మంది మహిళలు ఆవులు, గేదెలు కావాలని కోరారని వారందరికీ దశల వారీగా పాడి ఆవు,దూడ, గేదెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తొలిదశలో ఈ కార్యక్రమాన్ని ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాల్లోని 7 వేల యూనిట్లను పంపిణీచేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 2021 నాటికి మరో లక్ష యూనిట్లు, ఆగష్ట్ 2021 నాటి నుండి దశల వారీగా మరో మూడు లక్షల యూనిట్లు




పంపిణీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక పాల దిగుబడినిచ్చే సంకర జాతి ఆవులు, ముర్రా , ముద్రా తదితర మేలు జాతి గేదెలను రాష్ట్రంలోనే కాక పంజాబ్, హర్యానా, గుజరాత్,మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని సిఎం చెప్పారు. వై.యస్.ఆర్.చేయూత, ఆసరా ద్వారా నగదును అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో జమచేయడం జరిగిందని, వాటితో ఈ యూనిట్లను ప్రభుత్వం ద్వారా లేదా స్వయంగా అక్కాచెల్లెమ్మలే కొనుగోలు చేసుకోవచ్చని, ఇందులో అక్కాచెల్లెమ్మలదే తుదినిర్ణయం అని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఇకపై మహిళా సహకార సంఘాల ద్వారా పాడి రైతుల నుండి పాలసేకరణ ఉంటుందని, ప్రతీ 10 రోజులకు ఒకసారి పాల బిల్లులను నేరుగా మహిళా పాడిరైతుల ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందని తెలిపారు. అక్కా చెల్లెమ్మలకు, పాడిరైతులకు మేలు జరిగేలా రాష్ట్రంలో ఉత్పత్తిదారుల సహకార సంఘాల పునరుద్ధరణ, బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. అక్కా చెల్లెమ్మ లకు మంచి జరిగే కార్యక్రమం ఇదని, త్వరలో 13 జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గంలో విస్తరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 10న 2లక్షల 49 వేల మేకలు, గొర్రెలను పంపిణీ చేయనున్నామని, ఒక్కో యూనిట్ ధర రూ.15వేలుగా నిర్ణయించడం జరిగిందని, అక్కా చెల్లెమ్మలకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం ఉండబోతుందని సిఎం తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములునాయుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం



గాజువాక: అభివృద్ధి,సంక్షేమం వైకాపా ప్రభుత్వం తోనే సాధ్యం అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. సాధ్యంగోందేశి వీధి,కండిపిల్లి వీధిలో కల్వర్ట్, డ్రైనేజి పనులను గాజువాక వైసీపీ ఇంఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. 75 వార్డ్ వైసీపీ ఇంచార్జి గోందేశీ శ్రీనివాస్ రెడ్డి ( బుజ్జి) ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల పై పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ డ్రైనేజీ లకు , కల్వర్ట్ లకు సుమారు ఇరవై లక్షలు రూపాయలు మంజూరు అయి పనులు అవుతున్నాయని అలాగే పెదగంట్యాడ స్మశాన వాటిక అభివృద్ధి కి కోటి యాబై లక్షలు రూపాయలు కేటాయించారని, గాజువాక నియోజకవర్గం అభివృద్ధి కి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అది చూసి ఓర్వలేక ప్రతిపక్షం అనవసరమైన విమర్శలు చేస్తుందని గత ప్రభుత్వం లో గాజువాక అభివృద్ధి కి నోచుకోలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొందేశి పెదరెడ్డి, గొందేసి చిన్నరెడ్డి, చిన్నిపిల్లి తమ్యారెడ్డి, దల్లి అప్పలరెడ్డి , పి త్రినాథ్,కండి పిల్లి వెంకటరమణ, సప్ప రాంబాబు , కండిపిల్లి సత్యారావు, బి శంకర్రావు, కండిపల్లి జోగారావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మేము నాతవరంలోనే ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

నాతవరం : నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పిఎన్‌డిపాలెం, కురువాడ గ్రామస్తులు మేము నాతవరం మండలంలోనే కొనసాగుతామని గ్రామ సభకు విచ్చేసిన అధికారులతో స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన గ్రామసభలో తహశీల్దార్ జానకమ్మ, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావుతో గ్రామస్థులు, మాజీ సర్పంచ్ కొండబాబు, చంటి మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలోని 11 మండలాలతో సమానంగా ఐటిడిఎ పరిధిలో మంజూరు అవుతున్న గిరిజన సంక్షేమ పథకాలు మాకు అమలు కావాలన్నారు.

5వ షెడ్యూల్ ఏరియాలో ఉన్న అన్ని పథకాలు మాకు వర్తింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఒలు మాట్లాడుతూ ఈ విషయాలను పైఅధికారులుకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో...

వైసిపి నాయకులు మైనం వెంకట భాస్కర్ (బాబు), గంగబాబు, అప్పన దివానం, పంచాయతీ సెక్రెటరీ కాంత రాజు, విఆర్ఒ సూర్యనారాయణ, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠారాధన మహోత్సవానికి రావాలంటూ మంత్రి కొడాలి నానికి ఆహ్వానం

గుడివాడ : నందివాడ మండలం ఇలపర్రులోని పరిశుద్ధ యోహాను దేవాలయం-ఇలపర్రు సీఎస్ఐ చర్చిలో ఈ నెల 10వ తేదీ ఉదయం 10గంటలకు జరిగే నూతన దేవాలయ ప్రతిష్ఠారాధన మహోత్సవానికి గౌరవ అతిథులుగా రావాలంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ను ఇలపర్రు వైసీపీ అధ్యక్షుడు చింతాడ నాగూర్ ఆహ్వానించారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా నాగూర్ మాట్లాడుతూ కృష్ణా-గోదావరి అధ్యక్ష ఖండం పీఠాధిపతులు దిరైట్ రెవరెండ్ డాక్టర్ కంటేపూడి జార్జి కోర్నేలియస్ ప్రతిష్ఠారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. విశిష్ఠ అతిథులుగా ఉమెన్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ జాషువా కుమారి, మరో గౌరవ అతిథి విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, ముఖ్యఅతిథులుగా బిషప్స్ చాప్లిన్ రెవరెండ్ బీ జీవ మనోహర్, తుమ్మలపల్లి డినరీ చైర్మన్ రెవరెండ్ సాక రాజ్‌సతీష్, సీఎస్ఐ హెడ్‌మాస్టర్ పిల్లి సాల్మన్‌రాజు తదితరులు విచ్చేస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా మండలంలోని కుదరవల్లి చెట్ల దగ్గర నుండి లక్ష్మీనరసింహపురం గ్రామం చివరి వరకు ఆర్‌అండ్‌బీ అధికారులు బీటి రోడ్డును నిర్మిస్తున్నారన్నారు. లక్ష్మీనరసింహపురం మెయిన్ రోడ్డును కూడా బీటి రోడ్డుగా మారుస్తున్నారని, రెండు కిలోమీటర్ల మేర ఉండే ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా మార్పు చేసి నిర్మించేలా చూడాలని నాగూర్ కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ప్రస్తుతం బీటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖుడు అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



నందివాడ మండలం ఇలపర్రులో జరిగే నూతన దేవాలయ ప్రతిష్ఠారాధన మహోత్సవానికి రావాలంటూ మంత్రి కొడాలి నానిని ఆహ్వానిస్తున్న ఇలపర్రు వైసీపీ అధ్యక్షుడు చింతాడ నాగూర్

మొదటి పేజీ తరువాయి

# పోలవరం ఒక్క అంగుళం కూడా ఎత్తు తగ్గించం

అన్నారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు పబ్లిసిటీ కోసమే పట్టిసీమను తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. పోలవరంలో భాగం అయిన పట్టిసీమ కోసం అదనంగా ఖర్చు పెట్టారని ఆరోపించారు.

**కీలక బిల్లులు ఆమోదం**

ఏపీ వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ థర్డ్ అమైన్‌మెంట్‌ను బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లును ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రవేశపెట్టారు. యానిమల్ ఫీడ్, క్వాలిటీ కంట్రోల్ బిల్లును కూడా శాసనసభ ఆమోదించింది. మంత్రి సీదిరి అప్పలరాజు సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఏపీ స్టేట్ డెపలప్‌మెంట్ కార్పొరేషన్, వ్యవసాయ భూముల (వ్యవసాయేతర అవసరాల మార్పిడి) సవరణ బిల్లు-2020 (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ల్యాండ్ (కన్వర్షన్ నాన్ అగ్రికల్చరల్ పర్పస్) అమెండ్‌మెంట్ బిల్లులను అసెంబ్లీ ఆమోదించింది.

**చారిత్రక బిల్లు: కన్నబాబు**

అగ్రికల్చర్ కౌన్సిల్ బిల్లును వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇదో చారిత్రక బిల్లు అని, రైతులకు మరింత మేలు చేసేందుకు ఈ బిల్లు తీసుకొచ్చినట్టు చెప్పారు. దేశానికి వెన్నముఖగా నిలిచిన వ్యవసాయ రంగానికి కౌనిల్స్ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అగ్రికల్చర్ కౌన్సిల్ ఏర్పాటు విషయంలో ఏపీ ముందుడుగు వేసిందన్నారు. రైతులకు సరైన సూచనలు, వ్యవసాయ కార్యకలాపాలకు ఊతమిచ్చేలా ఈ బిల్లును తీసుకొచ్చమన్నారు. ఈ బిల్లు ఉభయ తారకంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, వ్యవసాయ రంగానికి వారధిగా అగ్రికల్చర్ కౌన్సిల్ ఉంటుందన్నారు.అగ్రికల్చర్ కౌన్సిల్ ద్వారా రైతులకు విలువైన సూచనలు అందుతాయని.. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు దీని పరిధిలో ఉంటాయన్నారు. వ్యవసాయ పట్టభద్రులను ప్రైవేట్ ప్రాక్టీస్‌కు అనుమతిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అనుమతులు రద్దు చేస్తామనితెలిపారు.

**రాష్ట్రానికి మంచి జరుగుతుంది: కాపు**

ఏపీ ఎలక్ట్రిసిటీ సవరణ డ్యూటీ బిల్లుతో రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. బిల్లు చదవకుండా ప్రతిపక్ష సభ్యులు అనవసరంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రైతులకు పగటిపూట నాణ్యమైన కరెంట్ ఇవ్వాలంటే సౌర విద్యుత్ తప్పనిసరి అన్నారు. సౌర విద్యుత్‌తో పర్యావరణానికి, రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. టీడీపీ నాయకులు కుట్రపూరితంగా మంచి పనులకు అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు.

**అందుకే ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లు: బుగ్గన**

నాణ్యమైన విద్యుత్‌తోపాటు 24 గంటల కరెంట్ కోసమే ఎలక్ట్రిసిటీ డ్యూటీ సవరణ బిల్లు ప్రవేశపెట్టినట్టు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. చంద్రబాబు విద్యుత్ రంగాన్ని నష్టాల్లోకి నెట్టారని, రెండు రూపాయలకు విద్యుత్ దొరికే అవకాశం ఉన్నా.. రూ.4.80 పైసలకు కొనుగోలు చేశారని ఆరోపించారు. గతంలో 4 వేల మెగావాట్లకు బాబు యూనిట్‌కు సుమారు రూ.7 వరకు అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు. 4 వేల మెగావాట్లకు తాము యూనిట్‌కు రూ.2 నుంచి రూ.3 వరకు అగ్రిమెంట్ చేసుకున్నామని వెల్లడించారు. సౌర విద్యుత్‌ను తానే కనిపెట్టినట్టుగా చంద్రబాబు మాట్లాడటం సరికాదన్నారు. ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లు సంబంధించి ఇంకా ఏమైనా సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రతిపక్షాన్ని కోరారు. ఈ బిల్లుతో పేదలకు మేలు జరుగుతుందని, భూమిని స్వచ్ఛందంగా లీజుకిచ్చేందుకు ఈ బిల్లు ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. లీజుకిచ్చిన ఎకరం భూమికి రూ.25 వేలు ఇస్తామన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమానికి చంద్రబాబు అడ్డుతగులుతున్నారని విమర్శించారు. అయితే బుగ్గన చెప్పివన్నీ అవాస్తవాలని అచ్చెన్నాయుడు అన్నారు.

**మంచి నిర్ణయం: ధర్మశ్రీ**

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరెడ్డి ఉచిత విద్యుత్‌కు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గుర్తు చేశారు. ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడు సీఎం జగన్ 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నారని అన్నారు. 10 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ మంచి నిర్ణయమని ప్రశంసించారు. ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లులో అనేక మంచి అంశాలు ఉన్నాయని, ఈ బిల్లును సమర్థించాలని కోరారు.

# మూడో రోజూ తెదేపా సభ్యుల సస్పెన్షన్

డోల బాలవీరాంజనేయ స్వామి, వేగుళ్ల జోగేశ్వరరావు, బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్‌లను సభను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని ప్రకటించారు.

## మహిళా సాధికారతకు పాల వెల్లువ తోడ్పాటు

సాధ్యపడుతుందన్నారు. పాల ఉత్పత్తిదారులకు ఎక్కువ ధర లభించడంతో పాటు సకాలంలో ఉత్పత్తిదారులకు పైకం వారి బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఏడు వేల యూనిట్లను మహిళలకు అందజేశామని, ఫిబ్రవరి నాటికి లక్ష యూనిట్లను అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, వి.యం.ఆర్.డి. కమీషనర్ పి.కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్లు యం. వేణుగోపాల్ రెడ్డి, ఏ. అరుణ్ బాబు, ఆర్.గోవిందరావు, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల భయంతో సరెండర్ అయ్యారు

ముందు వైకాపా చెప్పిన మాటలన్నీ విని ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలను గెలిపించారని.. పోలవరం పూర్తిచేయడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతని చెప్పారు. కేంద్రంతో మాట్లాడి పోలవరం నిధులు సాధిస్తారా? లేదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. 22 ఎంపీలు ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. పోలవరం భూసేకరణ చేసి ఆర్‌అండ్‌ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్రాన్ని ఒప్పించకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారని వైకాపా ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శించారు. ఎన్నికల్లో గెలిపిస్తే మేం పోరాడతాం, సాధిస్తామని చెప్పారని.. ఇప్పుడు నాటకాలాడొద్దని తీవ్రస్థాయిలో చంద్రబాబు మండిపడ్డారు.

అనంతరం నీటిపారుదలశాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోలవరం పూర్తి చేసేది తమ ప్రభుత్వమేనన్నారు. మార్చి నాటికి 17,500 కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ఇవ్వబోతున్నామని చెప్పారు. ఐదేళ్లలో ఏనాడైనా ఆర్‌అండ్‌ఆర్ గురించి ఆలోచించారా? అని చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నించారు. 2021 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి 2022 ఖరీఫ్ నాటికి నీళ్లిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేసుల భయంతో కేంద్రానికి సరెండర్ అవుతున్నారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై అనిల్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ అధికారంలో ఉన్నప్పుడే ఆమెను జగన్ ఎదిరించారన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తాం

అథారిటీలో కూడా సవరించిన అంచనాలపై రాష్ట్ర తరపున వాదనలు వినిపించామని వెల్లడించారు. పోలవరాన్ని వైఎస్సార్ ప్రారంభిస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్ పూర్తి చేస్తున్నారని చెప్పారు. 2021 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని, ప్రారంభోత్సవానికి టీడీపీ ఎమ్మెల్యేలను కూడా ఆహానిస్తామన్నారు.

# దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడను స్మరించుకుందాం..

పెద్దాపురం : గురజాడ వెంకట అప్పారావు 105 వ వర్ధంతి సభ పెద్దాపురం యాసలపు సూర్యారావు భవన్ లో జరిగింది. ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి దారపురెడ్డి కృష్ణ అధ్యక్యతన జరిగిన సభలో అభ్యుదయ కవి చల్లా విశ్వనాథం ప్రసంగించారు. దేశమును ప్రేమించుమన్న గేయం అన్ని దేశాలు పాడుకొనేటట్టువంటి దేశభక్తి గీతమని అన్నారు. మతములన్నియు మాసిపోవును మానవత్వమే మిగిలిపోవునని గురజాడ ఆనాడే ప్రకటించారని అన్నారు. మహాకవి గురజాడ నాటి దుర్మార్గమైన విధానానికి వ్యతిరేకంగా కన్యాశుల్కం నాటకం ద్వారా ప్రజలు ఉద్యమింప చేసారని అన్నారు. ముత్యాలసరాలు తెలుగుభాషకు ఆణి ముత్యంగా ఉంటుందని అన్నారు. ఆధునిక మహిళ చరిత్ర సృష్టిస్తుందని ఆయన ప్రకటించారని అన్నారు. ఆయన బాటలో ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, నెక్కల మంగ, రొంగల సుబ్బలక్ష్మి, డి.సత్యవతి, ద్వారంపూడి మణి, సావిత్రి, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్.వీర్రాజు, డి.సత్యనారాయణ, కె.అప్పన్న, మహపాతిన రాంబాబు, సిరపురపు మరిడియ్య, ఎన్.నరసింహమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక : ప్రతి ఎన్నికల్లో ప్రాధమిక హక్కు అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,అప్పుడే ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నట్లని గాజువాక బీజేపీ కన్వీనర్ డాక్టర్ కర్ణంరెడ్డి నర్సింగరావు పేర్కొన్నారు. 66వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి . డాక్టర్.గొర్లె .సత్యనారాయణ ఆద్వర్యంలో వార్డులో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కరణంరెడ్డి.నరసింగరావు మాట్లాడుతూ బీ.జే.పి రాష్ట్ర అధ్యక్షులు సోము. వీర్రాజు, జిల్లా అధ్యక్షులు మేడపాటి.రవీంద్ర సూచనల మేరకు గాజువాక నియోజకవర్గంలోని అన్ని వార్డులలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టామని అందులో బాగంగా 66వ వార్డు ఇందిరా కోలనీ లో 150 మందికి ఓటరు నమోదు చేసామని చెప్పారు.

ఈ నెల 15వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు. 18 సం. నిండిన ఓటు లేని వారు వెంటనే నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్య క్రమంలో వార్డు ఉపాధ్యక్షులు బొడ్డి.సూరిబాబు, సెక్రటరీ లక్ష్మి, నాయకులు ఆదిత్య, రాము నాయపడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ వీసి కి తులసీరామ్ శుభాకాంక్షలు



ఏయూ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి గా పదవీ భాద్యతలను చేపట్టిన ఆచార్యా పివిజీడీ ప్రసాద్‌రెడ్డి కి పెందుర్తి వైయస్సార్ సిపి నాయకుడు మళ్ళ తులసీ రామ్ పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్ రెడ్డి సేవలు ఏ యూ లో చాలా కాలంగా జనాదరణ పొందింది. విభాగాధిపతి, రిజిస్ట్రార్, రెక్టార్, ఇంఛార్జి వీసీ గా పలు పదవులకు వన్నె తెచ్చిన సౌమ్యమనస్కులు అని మళ్ళ తులసీ రామ్ వివరించారు.పూర్తి స్థాయిలో ఇప్పుడు ఉప కులపతి గా ఆయన హయాంలో మరింత గా విశ్విద్యాలయము అభివృద్ధి సాధిస్తుందని తులసీ రామ్ ఆశా భావం వ్యక్తపరిచారు.

## 13వ వార్డులో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం



విశాఖపట్నం : తూర్పు నియోజకవర్గ పరిధిలో 13వ వార్డులో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. 13వ వార్డు అధ్యక్షులు వడ్డీ నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎన్‌పి చక్రవర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు మరియు ఓట్లు గల్లంతయిన వారు తక్షణమే ఓటు నమోదు చేయించుకునేందుకు ఈ నెల 15 వ తారీఖు వరకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందుకు గాను ప్రతి వార్డు పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ బూత్ లలో ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాల్సిన బాధ్యతను వార్డు అధ్యక్షులకు అప్పగించారు. ఈ సందర్భంగా కె.సురేంద్ర మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగపతి రాజా బహదూర్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, 13వ వార్డు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిని వడ్డీ లక్ష్మి, ఉదయ్ కిరణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 46 వ వార్డు లో వైయస్ఆర్ క్రికెట్ కప్ బ్రోచర్ ఆవిష్కరణ



తాటిచెట్లపాలెం: విశాఖ ఉత్తరనియోజకవర్గం 46.వార్డు లో నందు కైలాసపురం డి.ఎల్ .బి గ్రౌండ్ నందు జననేత అనతి కాలంలోనే దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పరిపాలన వ్యవస్థ ను నడిపిస్తున్న ప్రియతమ నేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మరియు ప్రగతి భారతి ఫౌండెషన్ అధ్వర్యం లో క్రికెట్ టొర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది,ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆదేశాలు మేరకు 46 వ వార్డ్ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టి కార్పొరేటర్ కటుమురి సతీష్ ఆధ్వర్యంలో సీఎం క్రికెట్ కప్ బ్రోచర్ ఆవిష్కిరించారు వారి మట్లాడుతు ,యువతలో క్రీడా స్ఫూర్తిని మెరుగుపరుచుటకు, ఆటల ద్వారా శక్తిని,ఆహ్లాదాన్ని పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిస్తు క్రికెట్ మ్యాచ్ లు యువతకు మంచి అవాకాశమన్నారు

క్రీడలు ప్రోత్సహించేవిధంగా విశాఖలో ఈ వైయస్ ఆర్ కప్ క్రికెట్ మ్యాచ్ పోటిలు జరగనున్నాయన్నారు ఈ అవకాశాన్ని యువత వినిగియోగించుకొవాలని కొరారు 46. వ వార్డ్ లో యువకులు పాల్గొని ఈ యొక్క క్రికెట్ టొర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజి కార్పొరెటర్ సేనాపతి అప్పారరావు,కె.చిన్నా. బి,గోవింద్ రాజు, ఎన్ .వి రమణ ,కృష్ణ,కె,ఈశ్వరరావు.జి అప్పారావు . దూది నర్శింగ్ రావు ,జి అనిల్ కూమార్ ,కె.లావణ్య .మహిళా నాయకులు , క్రీడా యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షీలా నగర్ లో జివిఎంసి కమిషనర్ పర్యటన



విశాఖపట్నం : ఐదవ జోన్ లోని షీలానగర్ పరిధిలో షీలా నగర్ కాలనీ సంఘ ప్రతినిధులు ఆహ్వానం మేరకు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన. బుదవారం పర్యటించారు. ఆమె, క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా షీలానగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించి ఆ ప్రాంత మౌళిక వసతులపై ఆరా తీసారు. ముఖ్యంగా కమ్యునిటీ హాలులో గ్రంధాలయం ఏర్పాటుపై సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. షీలానగర్ పరిధిలో రైతు బజారు లేనందున ప్రజల అభ్యర్ధన మేరకు జాయింట్ కలక్టరుతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రహదారులు డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా పాడైనందున వాటిని నిర్మించుటకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజూ కాలువలను శుభ్రం చేయాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఏ.ఎం.ఓ.హెచ్. నకు సూచించారు. కూడలిలో డంపర్ బిన్ లేకపోవడం గమనించి, ఆ ప్రదేశంలో మూడు రంగులుగల డంపరు బిన్ లను ఏర్పాటుచేయాలని కార్యనిర్వాహక ఇంజినీరు (మెకానికల్) వారిని ఆదేశించారు.

కాలనీలో పార్కులు ఏర్పాటు చేయుటకు తగుచర్యలు తీసుకుంటామని సంఘ ప్రతినిధులకు తెలిపారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శ్రీధర్, కార్యనిర్వాహక ఇంజినీరు వేణుగోపాల్, ఏ.సి.పి. భాస్కర్, ఏ.డి.హెచ్. ఎం. దామోదర రావు, ఏ.ఎం.ఓ.హెచ్., కార్యనిర్వాహక ఇంజినీరు (మెకానికల్), సహాయక ఇంజినీరులు, శానిటరీ ఇన్ స్పెక్టర్, కాలనీ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 'వైఎస్సార్ కప్' పోస్టల్ ను ఆవిష్కరిచిన ఉరికిటి నారాయణరావు



విశాఖపట్నం : ఆంధ్ర మెడికల్ హాస్టల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన...

'వైఎస్సార్ కప్' పోస్టల్ ను ఆవిష్కరిచిన 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు, వార్డ్ నాయకులు చోలంగి శేఖర్, కిలాని వెంకటేష్, దుండి మహేష్ ,బద్రి, కేబుల్ సురేశ్, రామకృష్ణ, కొండ్రు సురేష్, కట్ట అనిల్, బై రెడ్డి, మజ్జి త్రినాథ్, గౌతమ్, చిన్న, మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ప్రియతమ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మరియు ప్రగతి భారతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వై.యస్.ఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా 18 వ.వార్డు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రికెట్ టీం క్రీడాకారులతో కలిసి 18వవార్డు వై.సి.పి. అభ్యర్థి ధనలక్ష్మి వైయస్సార్ కప్ బ్రోచర్ ను అప్పుగర్ లుంబినీ పార్కు వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## వైస్సార్ క్రికెట్ కప్ గోడ పత్రిక ఆవిష్కరణ



ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో 60వ వార్డ్ వుడా కాలనీ జీవీఎంసీ క్రీడా మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈ నెలలో జరపబోయే పుట్టిన రోజు సందర్భంగా ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి స్పాన్సర్డ్ తో రాజ్య సభ సభ్యులు వైఎస్సార్సీపీ విజయ సాయి రెడ్డి ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల వై ఎస్ ఆర్ కప్ బ్రౌచర్ ను మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ విశాఖ వైకాపా ఇంచార్జ్ డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ పిలుపు మేరకు క్రికెట్ మైదానం లో వైఎస్సార్సీపీ నాయకులు బద్రినాథ్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, మాజీ కార్పరేటర్ పిల్ల కన్నబాబు, 58వ వార్డ్ అధ్యక్షులు గులిగింధాల కృష్ణ, 60వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పి.వి.సురేష్, 62వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి బల్ల లక్ష్మణా రావు, 40వ

వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి గుండపు నాగేశ్వరావు, 59వ వార్డ్ వైకాపా అధ్యక్షుడు పుర్రె సురేష్, స్పందన బాబు రావు, వార్డ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొని బ్రౌచర్ ను విడుదల చేశారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు



ఆనందపురం : వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు మండల అధ్యక్షుడు కొత్తలంక దేముడు ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలలో మండలంలో గల దివ్యాంగులందరు హాజరై పోటీల్లో పాల్గొనాలని వారు పేర్కొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

### సీపీఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్

పాడేరు: పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడా రాధా కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: నిన్న 610 రూపాయలు ఉంటే, ఈరోజు అదనంగా 50 రూపాయలు ధరలు పెంచడం. 650 రూపాయలు, పేద ప్రజలపై భారాలు మోపడం, సరైనది కాదని, తక్షణమే పేద ప్రజలపై భారం మోపిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ రవాణా చార్జీలు వంటి ధరలు, పెంచుకో పోతూ పేద ప్రజల ధరల భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని, ఒకవైపు పేద ప్రజలు, ఎటువంటి ఉపాధి దొరక్క దిక్కు తోచని సమయములో, రోజురోజుకు ప్రభుత్వాలు అనేక రూపాల్లో ప్రజలపై భారాలు మోపుతున్నారని, తక్షణమే పేదలపై భారం మోపుతున్న గ్యాస్ ధరల భారాన్ని తగ్గించాలని సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# విజయభాను

## సంపాదకీయం

### చిత్తశుద్ధితో కాలుష్య నియంత్రణ

కరోనా వైరస్ మరో దఫా ఈ చలి కాలంలో విజృంభిస్తుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనికి వాయు కాలుష్యం కూడా హేతువుగా ఉంటుందన్నది మరింత ఆందోళన కలిగిస్తున్నది. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వాయుకాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొవిడ్ కేసులు పెరగనున్నట్లు శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు. ఏటా వాయు కాలుష్య సమస్య పెరుగుతూ శ్వాసకోశ వ్యాధి పీడితులకు కరోనా వైరస్ సోకితే అది అత్యంత ప్రమాదకారిగా పరిణమిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఉన్నది. ఇటీవల ఢిల్లీలోని ఎయిమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధనలో చలికాలంలో శ్వాసకోస వ్యాధులతో ఆస్పత్రులకు వచ్చే చిన్న పిల్లల సంఖ్య ఏటా పెరుగుతోందని తేలటం గమనార్హం. దేశంలో అన్ని రాష్ట్రాల్లో వాయు కాలుష్య పరిస్థితి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే ఎన్నో రెట్లు హీనంగా ఉన్నట్లు ప్రపంచ ప్రఖ్యాత వైద్య విజ్ఞాన పత్రిక లాన్సెట్ 2017లో తన పరిశోధన పత్రంలో తెలిపింది. ఆ పత్రం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 12.5 లక్షలమంది వాయు కాలుష్యానికి బలయ్యారు. కాలుష్య మరణాలు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్లో అత్యధికంగా ఉన్నాయని తెలియజేసింది. చికాగో విశ్వవిద్యాలయ నివేదిక ప్రకారం భారతీయ పౌరుని సగటు ఆయుర్దాయం దీర్ఘ కాలం పాటు కాలుష్యానికి గురి కావటం వలన నాలుగేండ్లు తగ్గుతున్నదని తేలింది. గత అక్టోబర్ నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ప్రకారం 2019లో వాయు కాలుష్య మృతుల సంఖ్య 17లక్షలకు చేరుకున్నది. గత నవంబర్‌లో బ్యాంక్ ఆఫ్ అమెరికా వెలువరించిన తాజా నివేదికలో ప్యారిస్ ఒప్పందంలో పేర్కొన్న కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోలేకపోయిన ప్రపంచ పది నగరాల్లో మనదేశంలో తొమ్మిది ఉన్నాయని పేర్కొన్నది. ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, శబ్ద కాలుష్యంలో భారతదేశం అత్యంత అధ్వాన్నంగా ఉన్నదని తెలిపింది. ఇటీవలికాలంలో చైనా ప్రభుత్వం తీసుకున్న కాలుష్య నివారణ చర్యల వలన ఈ ఐదు ఆరు ఏండ్లలోనే కాలుష్య తీవ్రత 30 శాతం తగ్గింది. ఒకప్పుడు ఢిల్లీ కంటే అధ్వానంగా ఉన్న బీజింగ్ మెక్సికో నగరాలు ఇప్పుడు ఎంతో మెరుగుపడ్డాయని తెలుస్తున్నది.దేశంలో మొత్తం వాయు కాలుష్యంలో 51శాతం పారిశ్రామిక కాలుష్యం, 27శాతం వాహన కాలుష్యం, 17 శాతం వ్యవసాయ వ్యర్థాల దహనం, ఐదు శాతం బాణసంచా కాల్చడం లాంటివి ముఖ్యమైనవి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాబితా ప్రకారమే 65 రకాల ప్రమాదకర, అతి ప్రమాదకర పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమలు వెదజల్లే రసాయన వాయు, నీటి కాలుష్యాల వలన వ్యవసాయ భూమి పనికిరాకుండా పోతున్నది. దేశంలో ఐఎల్ఓ అంచనా ప్రకా రం.. ఏటా వృత్తి సంబంధిత వ్యాధుల వలన 4.5 లక్షల మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు.భారత ప్రభుత్వం నాలుగు దశాబ్దాల క్రితమే 1981లో వాయు కాలుష్య నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ తర్వాత కాలంలో అనేక కాలుష్యసంబంధిత చట్టాలు వచ్చాయి. ఎన్ని చట్టాలు చేసినా కాలుష్యం తగ్గిన సూచనలు కనిపించటం లేదు. పైగా 2020 పర్యావరణ పనితీరు సూచికలో ప్రపంచంలోని 180 దేశాలలో భారతదేశం 168వ స్థానంలో ఉందని ఏల్, కొలంబియా విశ్వవిద్యాలయాల పరిశోధకులు తెలుపటం గమనించదగినది మన పర్యావరణ చట్టాలు పేలవంగా అమలు జరగడానికి కారణాలు అనేకం. పాలకుల్లో లోపించిన చిత్తశుద్ధి, అవినీతి, బంధుప్రీతి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కాలుష్య నియంత్రణ ఆశించిన స్థాయిలో ఉండాలంటే.. ప్రభుత్వ జోక్యం లేని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. చట్టాలను ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. ఈ చర్యలన్నీ ప్రభుత్వం అమలు చేసినప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు వస్తాయి.

## బ్రోచర్ ఆవిష్కరణ

భీమునిపట్నం : జివియంసి 2వ వార్డ్ లో బ్యాంకు కాలనీ లో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా లెవ్వల్లో క్రీడలు ప్రోత్సహించేందుకు వై.ఎస్.ఆర్ కప్ పేరిట క్రికెట్ గేమ్ ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా 2 వ వార్డు అభ్యర్థి సిల్ల సరళరాణి కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోబోండా నరసింహమూర్తి, చిల్ల భాస్కర్ రెడ్డి,కొయ్య రాంబాబు,చిల్ల సూర్యనారాయణ రెడ్డి,సరగడ నాగ,ఎర్రయ్య రెడ్డి, నమ్మి గోపి, సరగడ బుజ్జి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ క్రికెట్ కప్ బ్రోచర్ విడుదల



గోపాలపట్నం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ కప్పు బ్రోచర్ని వైయస్సార్సీపి 90 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డి సతీష్, నగర ప్రధాన కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు జస్వంత్, ఐటీ వింగ్ వెస్ట్ ఇంచార్జ్ కిరణ్ రెడ్డి, క్రికెట్ ప్లేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు లబ్ధి చేకూర్చడమే మనందరి లక్ష్యం

### సంయుక్త కలెక్టర్ సుమీత్ కుమార్



శ్రీకాకుళం : రైతులకు లబ్ధి చేకూర్చడమే మనందరి లక్ష్యమని సంయుక్త కలెక్టర్ సుమీత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోలు, మద్దతు ధర తదితర విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ, ఈ సంవత్సరం పంటలు బాగున్నాయన్నారు. దిగుబడి చాలా వచ్చిందన్నారు. రైతులనుండి ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేసి, మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ సహకారాన్ని అందించాలన్నారు. ప్రతీ మిల్లరూ బ్యాంకు గ్యారంటీ పొందాలని, వారం లోగా బ్యాంకు గారంటీ ఇవ్వాలని మిల్లర్ లకు సూచించారు. రైతులకు ధాన్యం కాంట్రాక్టర్ ద్వారా వాహనాలు సమాకూర్చాలని తెలిపారు. ఈ ఏడాది మంచి దిగుబడి వచ్చిందని తెలిపారు. మిల్లర్లకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. జిల్లాలో గోడౌన్ ల ను అందుబాటులో వుంచుతామని, తేమ శాతం పరీక్షించడానికి అవసరమైన ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎండ పెట్టిన ధాన్యాన్ని అంద చేస్తామని చెప్పారు. యంత్రాంగం తరపున మిల్లర్ లకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి. రైతులకు లబ్ధి కలిగించాలి. సామాజిక బాధ్యతతో మిల్లర్లు అన్నదాతకు సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎ.కృష్ణారావు, డి ఎస్ ఓ డి.వి. రమణ, మిల్లర్ ల అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కప్‌ను విజయవంతం చేయండి

### 26వవార్డు వైసీపీ అభ్యర్థిని వెంకటలక్ష్మి



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కప్‌ను వార్డు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని 26వ వార్డు వైసీపీ అభ్యర్థిని పీలా వెంకట లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆదేశాలు మేరకు ఎంపీ విజయసాయిరెడ్డి సూచనలు మేరకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ కప్‌లో పాల్గొనదల్చిన వారు 15 సంవత్సరాల పై బడిన ఆసక్తి ఉన్న యువకులు వార్డు కార్యాలయంలో వారి ఆధార్‌కార్డుతో సంప్రదిస్తే అవకాశం కలుగుతుందన్నారు. అన్ని వార్డులు నుండి రెండు, మూడు జట్లుగా పాల్గొంటాయనీ, ఎంతో ఆసక్తిగా జరిగే ఈ కప్ పోటీలను విజయవంతం చేయాలన్నారు.

అలాగే అవినీతి రహిత పాలన అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ, కానీ కొంతమంది నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు తీసుకొచ్చే విధంగా చేస్తున్న పనులపై వార్డుల్లో ప్రజల నుండి ఫిర్యాదులు అందాయన్నారు. ఇళ్ల నిర్మాణాల అనుమతులు ఇప్పిస్తామనీ, మంత్రులు, ఎమ్మెల్యేలు అండ ఉందనీ పేద ప్రజల ఇళ్ల నిర్మాణం చేసుకుంటే వెళ్లి డబ్బులు వసూలు చేస్తున్నారనీ, అలాంటి దళారుల మాటలు నమ్మొద్దనని హెచ్చరించారు.

## కవి సమయం

### 'వాత్సల్యం'

ఒళ్లు పులకరించేద
గుండె జల్దరించేద
నాడిచల్లబడేయద
కాళ్లు-చేతులు వణుకుచుండేద
అణువణువులో దాగి ఉన్న ప్రాణం
అరపాదాలకు ఏరేద
మాతా!.. పితా! మరణవార్త
పిడుగుపాటు అయ్యేద ...'ఒళ్లు'
నోరు మెదపకుండద
కన్నీళ్లు జారకుండద
కోళ్లన్ని కుప్పకూలిపోవద
పున్నమి నరకం నుండి తప్పించుటకై;
తలకోరవని-చితిని నిప్పంటించుటకై
చేతులేలా వచ్చెద
ఆ, హృదయం- ఎంత వికారం చెందేద
...'ఒళ్లు'
పకృతి వలయంలో
మాతృమూర్తుల ప్రాణాలను
హరించుకుపోయే యముడ్ని

ఏడి-ఎక్కడని రౌద్రం చెందెద
ఎంత దైవస్మరణ ఉండునో!
మాతా!...పితా వియోగం చెందేకా!
అంత దైవస్మరణను కోల్పోయద
ఆ, మతకను - మైమరిచేది
దశ దిశాలా! .. సంవత్సరికాలా
ఎన్నాళ్లు - ఎన్నేళ్లు!
ఏ మాతృమూర్తిని చూసి అమ్మా! అని
వాపోయద
ఏ పితృమూర్తుడి చూసి నాన్నా! అని
భ్రమపడియద
అస్తమించే, ఆశీరోరలపై
గుర్తు - మచ్చలు పెట్టాం
ఉదయ కిరణమై - మా ఉదరంలో
ఉదయిస్తే- మీ పేర్లు పెట్టుకుంటాం
...'ఒళ్లు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి: తదియ సా.5.27; ఆర్ద్ర ఉ.11.27; రా.వ.11.50ల 1.29. | గురువారం 03-12-2020

**మేషం** : విదేశీ వస్తువులు సేకరిస్తారు. నిరు ద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులు కలుసుకుంటారు. విందు, వినోద కార్యకలాపాలలో పాల్గొంటారు. అసాధ్యమనుకున్న పనులు సునాయసంగా పూర్తిచేస్తారు.

**వృషభం** : ఉన్న విద్యా విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళలు, రాజకీయ , న్యాయ రంగాల, వారికి శుభప్రదం. రవాణా, ఎగుమతులు, దిగుమతులు, విదేశీ వ్యవహరాల రంగాల వారికి ప్రోత్సాహకరం.వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి.

**మిథునం** : సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారికి ప్రోత్సామకరంగా ఉంటుంది. పై అధికారుల ప్రోత్సాహంతో లక్ష్య సాధనకు ప్రయత్నిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. ఆర్థిక లాభం.

**కర్కాటకం** : రుణయత్నాలు మాత్రమే ముందుకు సాగుతాయి. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు.ఆర్థిక సంస్థలలో పనులు పూర్తి అగును. పెండింగ్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. చిన్న తరహా పరిశ్రమల్లో పనిచేసిన వారికి అధికారుల మన్నలనలు పొందుతారు. ప్రచార కార్యక్రమాలు కొనసాగుతాయి. కళారంగం వారికి లాభం.

**సింహం** : స్నేహ బంధాలుల మెరుగుపడతాయి. పట్టుదలతో శ్రమించి లక్ష్యాలు సాధిస్తారు. స్నేహితుల అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకుంటారు. వాటి వలన సత్ఫలితాలు లభిస్తాయి. వ్యాపారస్థులకు లాభం. ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది.

**కన్య** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసాన్ని కలిగిస్తుంది. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఎవరికైనా ధన సహాయం చేసినా తిరిగిరాజాలదు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి గుర్తింపు లభిస్తుంది. చిన్నారుల, ఖరీదైన వస్తువుల కొనుగోలు విషయంలో ఖర్చులు అంచనాలను మించుతాయి. ఉమ్మడిగా చేసిన వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి.

**తుల** : ప్రయాణాలు అనుకూలంఆ సాగును. విలువైన వస్తువులు కొంటారు. ఆరోగ్యం జాగ్రత్త. ఖర్చులు అధికంగా ఉంటాయి. దూర ప్రయానాలు కలిసివస్తాయి. పాత బాకీలు వసూలు అగును. ముఖ్య సమాచారం అందుతుంది. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు.

**వృశ్చికం** : ఆర్థిక కుటుంబ విషయాలపట్ల దృష్టి సాగిస్తారు. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. ఉద్యోగస్తులు అధికారులతో మాటపడకుండా తగిన జాగ్రత్త వహించండి. కొబ్బరి, పండ్లు, పూలు, పానియ వ్యాపారులకు కలిసివస్తుంది.

**ధనుస్సు** : తొందరపాటుతనం వల్ల కుటుంబీకులు, అవతలి వారితో మాటపడవలసి వస్తుంది. స్త్రీలు వీలైనంత వరకు మితంగా సంభాషించడం మేలు. ఖర్చులు అధికమవుతాయి. హోటల్, తినుబండారాలు, బేకరీ పనివారులకు లాభదాయకంగా ఉంటుంది. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**మకరం** : సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారుకు మిశ్రమ ఫలితం. స్త్రీలకు కాళ్ళు, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొంటారు. వైద్య, ఇంజనీరింగ్ రంగంలోని వారికి ఏకాగ్రత ఎంతో ముఖ్యం, పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది.

**కుంభం** : ఆరోగ్య విషయంలో జాగ్రత్త, ఔషధ సేవ చేస్తారు. కీళ్ల నొప్పులు ఉదర సంబంధిత వ్యాదులు మిమ్మల్ని కలవరపెడతాయి. ఖర్చులు అధికకం. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు సన్నిహితుల వలనలాభం.

**మీనం** : గంతలో మీరు చేసిన కృషి ఫలిస్తుంది. రచనరంగంలో ఉన్నవారికి మంచి ప్రోత్సాహకరంగా ఉంటుంది. జాయింట్‌గా వ్యాపార సంస్థలు నడుపు వారికి లాభదాయకంగా ఉంటుంది. కాంట్రాక్టర్లకు నూతన అగ్రిమెంట్లు కలిసి వస్తాయి

## సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



## మార్కెట్ విలువ ఆధారంగా పట్టణ ప్రజలపై ఆస్థి పన్ను

### ఇంటి పన్నులు భారాలు వేసే జీవోలను తక్షణమే రద్దు చేయాలి : సీపీఐ




విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలోని ప్రజల పైన ఇంటి పన్ను,ఆస్తిపన్ను, చెత్త పన్ను లాంటి అనేక రకాల పన్నులను వేస్తూ ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 196 197 198 లను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. బుధవారం గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ కమిషన్ జి సృజనకి సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం పైడిరాజు మెయిల్ ద్వారా పంపిన వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పిందే తడవుగా ఏమాత్రం ఆలోచించకుండా పట్టణ ప్రజలపై అన్ని రకాల పన్నులు వసూలు చేయాలని విడుదల చేసినా జీవో నెంబర్ 196, 197, 198 లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే రాష్ట్ర ప్రజలంతా కరోనా మహమ్మారి వలన ఎలాంటి ఉపాధి పనులు లేక ఇబ్బందులు పడుతూ ఉంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఆస్తి విలువ తో సమానంగా పన్నులు వేయాలని చూడడం సరైనది కాదని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తున్నామని, ఒక చేత్తో ఇస్తూ రెండో చేతితో లాక్కోవడం దుర్మార్గమని, ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలలో సెస్ ల రూపంలో, విద్యుత్ ప్రైవేటీకరణ చేయటంతో కరెంటు చార్జీలతో, కరోనా కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో వీటన్నిటిని అదుపు చేయకుండా మళ్లీ ప్రజల పైన ఈవిధమైన పన్నులు వేయడం అనేది దుర్మార్గమని, వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


## క్రికెట్ పోటీలకు ఆహ్వానం



మధురవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రగతి భారత్ ఫౌండేషన్ మరియు వైసీపీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా మధురవాడ 5వ వార్డు స్థానిక మారికవలస జె. ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్.న్యూకాలనీ లో వైసీపీ యువ నాయకులు తోట నరేంద్ర, ఉప్పాడ శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పిలుపు మేరకు స్థానిక వైసీపీ యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి సాయి వెంకట్ లోహిత్ మరియు వైసీపీ సీనియర్ నాయకులు జె.ఎస్.రెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ను గురువారం విడుదల చేసి క్రీడాకారులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కొల్లూరు నారాయణ మూర్తి, కానూరి వెంకటరమణ, మంజి సత్యనారాయణ, కింజంగి గణేష్, గిడిజాల చిన్నారావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు అధికారి సలిజాముల వెంకటేశ్వర్ ను అభినందించిన

## అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు


CHIEF MINISTER
ARUNACHAL PRADESH

DO.NO. CM (ARUN)-07/
28th Septem

Dear Venketeshwar Salijamala ji,

COVID-19 Pandemic and the imposition of lockdown which was ... break the chain of transmission of the virus had an impact on th... ...rant workers, tourists and patients stranded in various parts of the co...

Fear of the virus was further compounded for the stranded whe... unprecedented crises of being locked away from their family. ...ous problems including eviction from rented accommodations, inal... ..., lack of adequate essential food items etc and cases of racial ...nst people from northeast India also surfaced from few States.

However, under the able guidance of Govt of India and the ...ation between State Govts, we could alleviate their pain to a g... context, I would like to place on record the timely support ...ance provided by you to the stranded people of Northeast ...chal Pradesh in particular.

I firmly believe that crises brings out the true character in ...ary act of walking that extra mile to comfort those in distres... ...iration of many civil servants in their endeavour to serve this...

...wish you the best in your future assignments.

With warm regards.




పాడేరు : కోవిడ్-19 మహమ్మారి వైరస్ వ్యాప్తి గొలుసును అరికట్టడానికి అవసరమైన లాక్డౌన్ విధించడం ద్వారా కుటుంబాల నుండి దూరంగా వున్న వారిని భారత ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన మార్గదర్శకత్వం రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అద్భుతమైన సమన్వయం కింద మేము వారి బాధలను చాలావరకు తగ్గించగలమని ఈ సందర్భంలో ఈశాన్య మరియు ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ యొక్క వంటరిగా విశాఖ జిల్లాలో పలు ప్రాంతాల్లో చిక్కుకున్న విద్యార్థులు, వలస కూలీలు, పర్యాటకుల కోసం మీరు విశాఖ జిల్లా కేంద్రంలో కోవిడ్ నూడల్ అధికారిగా సలిజాముల వెంకటేశ్వర్ (ప్రాజెక్టు అధికారి, పాడేరు,విశాఖ జిల్లా,ఆంధ్ర ప్రదేశ్) అందించిన వసతి, రవాణా, పునరావాస సహాయ సహకారాలను నేను ఎన్నడూ మరచిపోలేనిదని మిమ్మల్ని అభినందిస్తున్నాను. సంక్షోభాలు ఒక వ్యక్తిలో నిజమైన పాత్రను బయటకి తెస్తాయని నేను గట్టిగా నమ్ముతున్నాను.

దుఃఖంలో వున్నవారిని ఓదార్చడానికి ఆ అదనపు మైలు నడక మీ ఆదర్శప్రాయమైన చర్య . ఈ గొప్ప దేశానికి సేవ చేయడానికి వారు చేసే ప్రయత్నంలో చాలామంది పౌర సేవకులకు స్ఫూర్తి నిస్తుంది. భవిష్యత్తులో మీరు ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని అరణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి పెమా ఖండు స్వయంగా లేఖ వ్రాసి పంపించారు.

## ప్రస్తుతం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోంది



భీమునిపట్నం : ప్రస్తుతం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందనీ టీడీపీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. భీమిలి జివిఎంసి 2వ వార్డు అధ్యక్షుడు బడిగంత నీలకంతం ఎన్నిక భీమిలి ఎఎంజి దగ్గర మామిడి తోటలో టీడీపీ నాయకులు గాడు అప్పల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం దుర్మార్గపు పాలన నడుస్తుందనీ చెప్పారు. గతంలో తెలుగు దేశం పార్టీ ఇతర సంక్షేమ పథకాలను మార్చి ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇస్తుందనీ,దానికి వైకాపా ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రజలను మభ్యపెడుతున్నదని ప్రజలు వెర్రివాళ్ళు కారనీ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందనీ తెలిపారు. ఇందుకోసం టీడీపీ కార్యకర్తలు ప్రణాళికలు వేసుకుని కష్టపడి పనిచేయాలనీ సూచించారు.రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పై ఎన్నో దాడులు చేశారనీ, అలాంటి దాడులకు ,లొంగిపోకుండా టీడీపీ పార్టీ విజయం సాధించడానికి ప్రతీ ఒక్కరూ ఉత్సాహంగా పనిచేయాలనీ కోరారు. టీడీపీ జిల్లా నాయకులు పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ గంటానూకరాజు టీడీపీ పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేయడం వలన ఈరోజు అధిష్టానం ఆయనను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిందనీ చెప్పారు. పదవులకోసం ఎవరూ పనిచేయకూడదనీ పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలని కోరారు. అనంతరం టీడీపీ 2వ వార్డు ఎన్నిక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు చిలకానర్సింగరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకులగాంధీ ఫ్లెక్సీ కోసి వేసిన వారిపై చర్యలకు డిమాండ్


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కొయ్యూరు : కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి లోకులగాంధీ ఫ్లెక్సీని, ఆయన ఫొటోపై నిలువునా కోసినా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కొయ్యూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరభన్నపాలెం బిజెపి ఎంపిటిసి అభ్యర్థి దూరి సత్యవతి ఇంటి వద్ద భారతదేశ ప్రధాని జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అభిమానులు ఫొటోలను నిలువునా కోసివేసి మా నాయకుడిని, బిజెపి కార్యకర్తలకు కూడా తీవ్రంగా అవమానించారన్నారు. బిజెపి కార్యకర్తలమైనా మేము కూడా చిల్లర రాజకీయాలు చేస్తే అసహ్యంగా ఉంటుందని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సంయనం పాటిస్తున్నామన్నారు. బెల్టు షాపుల్లో పూటుగా మద్యం సేవించి సారాయి వండే వాళ్ల దగ్గర దండాలు చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లంచం తీసుకోవడం చేయడం, కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజిలు ఇలా చాలా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తే పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసులు మోపే ప్రయత్నాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. పై విషయాలపై దర్యాప్తు జరిపి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చల మంగతల్లి, నూకరాజు, సుంకరి వీరబాబు, రీమల చంద్రరావు పాల్గొన్నారు.

## కరోనా పై అందరూ అప్రమత్తంగా ఉండాలి

### నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు


మాట్లాడుతున్న నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు

గొలుగొండ : కరోనాపై అందరూ అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు అన్నారు. బుధవారం గొలుగొండ మండలం పాకలపాడు రామాలయంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కరోనాకు నివారణ ఒకటే మార్గమన్నారు. అందరూ మాస్కులు ధరించాలన్నారు.

యువత రోడ్డు ప్రమా దాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కావున వాహనాలు నడిచేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణరావు, గ్రామ మాజీ సర్పంచ్ మేడిశెట్టి బెన్నయ్య నాయుడు, వైసిపి పార్టీ నాయకులు ఇటంశెట్టి రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏబివీపీ భీమిలీ నూతన కమిటీ నగర కార్యదర్శిగా బొని సురేష్



భీమునిపట్నం : ఏబివీపీ భీమిలీ శాఖ నూతన కమిటీ బుదవారం తగరపువలస శ్రీ క్రిష్ణ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించారు ఇందులో జిల్లా కన్వీనర్ లొడగల అచ్చిబాబు మాట్లాడుతూ ఎ బి వి పి నిరంతరం విద్యార్థులు సమస్యలు పై నిరంతరం పోరాడుతుంది,అదే విధంగా దేశం,ధర్మం,సమాజం కోసం ఏబివీపీ నిరంతరం పని చేస్తుంది అని తెలిపారు.నగర కార్యదర్శిగా బొని సురేష్, సహ కార్యదర్శిగా రాజేష్, చిన్న శ్రీను, ప్రముఖ్ గురునాయుడు, ఇంచార్జ్ సురేష్. సోషల్ మీడియా కన్వీనర్ ల గా రవి,మహేశ్. హాస్టల్ ఇంచార్జ్ గా గణేశ్, ఇంచార్జ్‌లుగా రామకృష్ణ, పవన్,చిట్టిబాబు,ప్రవీణ్,కల్యాణ్ తదితరులు నియమితులైరు.

## 62వవార్డు తెదేపా అధ్యక్షుడుగా మజ్జి మాలినాయుడు నియామకం



ములగాడ : 62వవార్డ్ తెదేపా అధ్యక్షుడు గా మజ్జి మాలినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 62వ వార్డ్ టీడీపీ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు పాలిమేర సీతారాం, రమణ ఆధ్వర్యంలో 62వ వార్డ్ లో జరిగిన తేదేపా సర్వసభ్య సమావేశంలో వార్డు అధ్యక్షులుగా మజ్జి మాలి నాయుడు,ప్రధాన కార్యదర్శిగా నీలం రాజు ఏకగ్రవంగా ఎన్ని కోవడం జరిగింది పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మాలి నాయుడు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థులందరి గెలుపు నకు కృషి చేస్తామని, అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని చెప్పారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ శ్రేణులకు, పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి జోజి బాబు, నాయకులు సోమేశ్ ,ఆది, భూలోక నర్సింగ్ రావు, గంగాధర,త్రినాథ్, రమామణి,రాము, మురళి, శ్రీను,వాసు, సత్యనారాయణ వార్డు నాయకులు పాల్గొన్నారు.

### ఈనెల 7 నుంచి 11వరకు ఒకేషనల్

# పూర్వపు విద్యార్థులకు జాబ్ మేళా

భీమునిపట్నం : జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి సూచనల మేరకు ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ పూర్వపు ఒకేషనల్ విద్యార్థులుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ బి.వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా విశాఖపట్టణం మద్దిలపాలెం లో ఉన్న ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాల నందు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాబ్ మేళా కు వెళ్ళే విద్యార్థులు ఒరిజినల్ ధృవ పత్రాలతో పాల్గోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం 11వ వార్షికోత్సవం



గాజువాక : జీవీఎంసీ 73 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం11వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు భూపతి రాజు శ్రీనివాస్ సుజాత దంపతులు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఎమిలీ జ్వాలా దంపతులు ప్రత్యేక పూజలు, గణపతి హెూమం, భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమం లో వార్డు ముఖ్యనాయకులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్ మేనేజర్గా నందిని

ఆనందపురం : ఆనందపురం మండలంలోని వేములవలస గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గా నందిని ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా భోగాపు హిరం నుండి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ వినియోగదారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలు రైతు లతో త్వరలో సమా వేశమై లోటుపాట్లను తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించి అందరికీ మేలు కలిగేలా చూస్తానని తెలిపారు.

# ట్రిమ్మింగ్ అనే పేరుతో చెట్లు నరికివేత



భీమునిపట్నం : భీమిలి నుండి తగరపువలస వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లని ఈ పి డి సి వాళ్ళు చెట్లను ట్రిమ్మింగ్ అనే పేరుతో చెట్లు నరికివేత కార్యక్రమం చేపట్టారు.

జీవీఎంసీ దీనికి అధికారులు చూసీ చూడనట్టుగా ఉన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం గురించి అనేక కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలు మొక్కలు నాటే కార్యక్రమాలు ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్న అప్ప టికి కూడా అధికారులు తమదైన శైలిలో చెట్లను నరికి వేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, భీముని పట్నం పీపుల్ పవర్ సభ్యులు తెలిపారు.

# గొర్లి సూరిబాబుపై కేసు నమోదు



అనకాపల్లి : వైసిపి అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు నుండి తనకు ప్రమాదం పొంచి ఉందని, అతని నుండి రక్షణ కల్పించాలని ఒక దళిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని గొలగాం గ్రామానికి చెందిన గంట్ల లక్ష్మి అనే దళిత మహిళలకు సర్వే నెంబరు 88లో పట్టాను ప్రభుత్వం ఇచ్చింది.

ఇందులో రేకుల షెడ్ వేసుకుని నివాసం ఉంటుంది. పొట్టకూటి కోసం కూలిపని నిమిత్తం మద్రాస్ వెళ్లింది. ఇటీవల తిరిగి వచ్చి ఇంటి మరమ్మత్తు పనులు చేస్తుండగా గ్రామానికి చెందిన గోకివాడ దేముడు అనే వ్యక్తి వచ్చి మరమ్మత్తులు చేయడానికి వీలు లేదని, వైసిపి నాయకుడు గొర్లి సూరిబాబును కలిసిన తర్వాతే ఇంటి పనులు చేసుకోవాలని చెప్పడంతో తాను ఎవరినీ కలవాల్సిన పని లేదని, తన ఇంటి పని తాను చేసుకుంటు న్నానని లక్ష్మి చెప్పడంతో దీంతో గొర్లి సూరిబాబు సెప్టెంబర్ 13న తన అనుచరులను పంపి తనపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురి చేసారని, తనను కులం పేరుతో దూషించడమే కాకుండా చంపుతామని బెదిరించారని వారి నుంచి తనకు ప్రాణ హాని ఉంది కనుక తనకు రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో నవంబర్ 28న కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### ఇంటి స్థలాల ప్రక్రియ

# పూర్తి చేయడమే లక్ష్యం

నాతవరం : ఈ నెల 10 నాటికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటి స్థలాల ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తహశీల్దార్ జానకమ్మ చెప్పారు. మండలంలో జిల్లేడుపూడి, డి.యర్రవరం గ్రామాల్లో పేదలకు ఇచ్చేందుకు సిద్ధం చేసిన ఇంటి స్థలాల లేఅవుట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిబంధనలు అనుసరించి 2055 మంది లబ్ధిదారులను ఇంటి స్థలాలు ఇచ్చేందుకు ఎంపిక చేశామన్నారు. వారందరికీ ఇంటి స్థలాలు కోసం 51.60 ఎకరాల భూమిని సేకరించామన్నారు. ఈ నెల 10 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడంతో యుద్ధ ప్రతిపాదికన పనులు చేస్తున్నామన్నారు.

# భూములు ఆన్లైన్ చేయండి

మాకవరపాలెం : ఏళ్ల తరబడి తిరుగుతున్నా మా జిరాయితీ భూములను రెవెన్యూ అధికారులు ఆన్లైన్ చేయడం లేదని రాచపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్రాక్ రిఫైనరీ కోసం ప్రభుత్వం ఏపిఐఐసి ద్వారా సేకరించిన భూములను ఆన్లైన్ చేసిన అధికారులు తమ విషయంలో నిర్లక్ష్యం చూపడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో అధికారుల నిర్వాకంతో తమ జిరాయితీ భూములు ఆన్లైన్లో ఏపిఐఐసివిగా మారిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాచపల్లి రెవెన్యూలో ఆన్రాక్కు సేకరించగా మిగిలి ఉన్న భూములు కూడా ఏపిఐఐసివిగా ఆన్లైన్లో చూపుతున్నాయన్నారు. దీని వల్ల ప్రభుత్వ రాయితీలకు దూరమవుతున్నామని వాపోయారు. సుమారు పదేళ్లుగా తమ భూములు ఆన్లైన్ చేయాలని అధికారులకు విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకలేదన్నారు. కానీ ఏపిఐఐసి సేకరించిన రాచపల్లి రెవెన్యూలోని 489, 543-1 సర్వే నెంబర్ల భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరున ఆన్లైన్ చేసి పాసు పుస్తకాలు మంజూరు చేశారన్నారు. ఏపిఐఐసికి చెందిన భూమిని ప్రైవేటు వ్యక్తులకు పాసు పుస్తకాలు జారీ చేసిన అధికారులు తమ జిరాయితీ భూములను ఎందుకు ఆన్లైన్ చేయడం లేదని ప్రశ్నించారు. దీంతో పాటు కొందరికి చెందిన భూమిని ఆన్లైన్లో తొలగించి వేరొకరి పేరున ఆన్లైన్ చేస్తున్నారని, ఈ విషయాలపై నర్సీపట్నం సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తామిచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ చేయడంతో పాటు తమ భూములను ఆన్లైన్ చేయాలని కోరారు. లేదంటే ప్రభుత్వం రైతులకు ఇచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు కోల్పోతున్నామన్నారు. ఏళ్ల తరబడి ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

# గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు అన్నీ గిరిజనులకే ఇచ్చే విధంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని

## మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్



పాడేరు : రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు అన్ని గిరిజనులకే ఇచ్చే విధంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి చట్టబద్ధత కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముందుగా ఉపాధ్యాయ పోస్టులు అన్ని గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఇచ్చే విధంగా జీవో నెంబర్ 3 అమలు జరిగే విధంగా దాని పై చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జీవో నంబర్ 3 పై రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలని గిరిజన హక్కులు చట్టాలు అమలు చేసే దాంట్లో రాష్ట్ర ప్రభుత్వము గిరిజనుల పక్షాన లేదని గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వానికి చాలా చిన్నచూపు గా ఉందని రాష్ట్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే భవిష్యత్తులో గిరిజన ప్రాంతంలో గిరిజనులకు కన్నా మైదాన వాసులే ఈ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా చేసుకునే అవకాశం ఉండే విధంగా ప్రభుత్వ తీరు ఉందని, గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు అన్నీ గిరిజనులకే ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రభుత్వానికి మాజీమంత్రి ఇక్కడశ్రావణ్ కుమార్ ప్రశ్నించారు.గిరిజన హక్కులు చట్టాల పై రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర గిరిజన మేధావులతో గిరిజన సంఘాలతో ప్రత్యేక సమావేశమై చర్చించవలసిన అవసరం కూడా ఎంతైనా రాష్ట్ర గవర్నర్ గారికి ఉందని గిరిజన ప్రాంతంలో గిరిజనులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి తప్పితే ఇష్టారాజ్యంగా కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రధానమంత్రికి నాలుగు సార్లు కలిసి నప్పటికీ కనీసం గిరిజన ప్రాంత సమస్యలపై ఏ ఒక్క రోజు కూడా వినతిపత్రం కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై గిరిజనుల అందరూ గమనిస్తున్నారని (స్పెషల్ డిఎస్సి) నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు అన్ని గిరిజనులకే కాకుండా మైదాన వాసులకు కూడా అవకాశం కల్పించినట్లు అయితే మరో స్వాతంత్ర ఉద్యమ తరహాలో గిరిజన ప్రాంతంలో ఉద్యమాలు జరుగుతున్నాయని మాజీమంత్రి శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబురావు. అమ్మనా. అప్పలు. సత్తిబాబు. తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### జివియంసి అదనపు కమిషనర్ వి.సన్యాసిరావు



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ పరిధిలో పారిశుధ్య సమస్యలు తలెత్త కుండా త్వరితగతిన పరిష్కరించాలని జివియంసి అదనపు కమీషనర్ విశ్వనాథ సన్యాసిరావు అధికారులను ఆదేశించారు.భీమిలి జోన్ పరిధి పలు ప్రాంతాలలో లో బుధవారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. చెత్త సేకరణ విధానం వివిధ పారిశుధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించి ప్రజలనుండి అభిప్రాయాలను అడిగి తెలుసు కొన్నారు. అలాగే తగరపువలసలో పలు చోట్ల పర్యటించి పారిశుధ్య నిర్వహణ, సిబ్బంది పనితీరును పరశీలించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన నమ్మివానిపేట లో గల సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పార్క్ ను సందర్శించి కంపొస్టు తయారీ విధానం వేస్ట్ మేనేజ్ మెంట్ జరుగుతున్న తీరును పరిశీలించారు. చివరిగా స్వచ్ఛ సర్వేక్షణ -2021లో భాగంగా పారిశుధ్య సిబ్బంది, కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో భీమిలీ జోనల్ కమీషనర్ సి హెచ్ గోవిందరావు శానిటరీ ఇన్స్పెక్టర్ బి .మహాలక్ష్మి నాయుడు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకారం కవర్ సాంగ్ ఆవిష్కరించిన ఎంపీ మాధవి




సాంగ్ను ఆవిష్కరిస్తున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : డ్యాన్స్ మాస్టర్ సాయి రూపొందించిన 'శ్రీకారం' కవర్ సాంగ్ని అరకు ఎంపి గొడ్డేటి మాధవి స్వగ్రామమైన కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్లన ఎంతో ఆసక్తి ఉన్న డ్యాన్స్ శిక్షణ పొందలేని విద్యారుల కోసం ఈ డ్యాన్స్ అకాడమీ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపి అన్నారు. కాబట్టి మన్యం యువత ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మన్యం డ్యాన్స్ అకాడమీ వారు మరెన్ని విజయాలు అందుకొని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంపి భర్త, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శివప్రసాద్, డ్యాన్స్ మాస్టర్ సాయి, గొడ్డేటి కుమార్, డ్యాన్స్ విద్యారులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో 1.18కోట్ల రేషన్కార్డుదారులకు

# ఉచితంగా నిత్యావసర సరుకులను అందజేశాం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)

గుడివాడ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27వేల 766 రేషన్ దుకాణాల ద్వారా 16వ విడతలో భాగంగా ఒక కోటి 18లక్షల 28వేల 393 రేషన్కార్డుదారులకు ఉచితంగా నిత్యావసర సరుకులను అందజేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం మంత్రి కొడాలి నాని క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పోర్టబులిటీలో భాగంగా విజయనగరం జిల్లాలో ఒక లక్షా 05వేల 169 రేషన్కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో 3లక్షల 99వేల 847 రేషన్కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో 4లక్షల 71వేల 044 రేషన్కార్డులకు, అనంతపురం జిల్లాలో 2లక్షల 75వేల 768 రేషన్కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో 3లక్షల 75వేల 736 రేషన్కార్డులకు, చిత్తూరు జిల్లాలో 2లక్షల 00వేల 325 రేషన్కార్డులకు, వైఎస్సార్ కడప జిల్లాలో ఒక లక్షా 94వేల 142 రేషన్కార్డులకు, కర్నూలు జిల్లాలో 3లక్షల 75వేల 663 రేషన్కార్డులకు, గుంటూరు జిల్లాలో 5లక్షల 16వేల 479 రేషన్కార్డులకు, కృష్ణాజిల్లాలో 4లక్షల 13వేల 923 రేషన్కార్డులకు, ప్రకాశం జిల్లాలో 2లక్షల 10వేల 324 రేషన్కార్డులకు, నెల్లూరు జిల్లాలో 2లక్షల 06వేల 518 రేషన్కార్డులకు నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. అలాగే విజయనగరం జిల్లాలో 7లక్షల 16వేల 349 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 6లక్షల 29వేల 587 రేషన్కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో 13లక్షల 20వేల 321 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 11లక్షల 35వేల 696 రేషన్కార్డులకు, అనంతపురం జిల్లాలో 12లక్షల 73వేల 615 రేషన్కార్డులుండగా వీటిలో 10లక్షల 78వేల 692 రేషన్కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో 12లక్షల 93వేల 075 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 10లక్షల 86వేల 755 రేషన్కార్డులకు, కర్నూలు జిల్లాలో 12లక్షల 43వేల 324 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 10లక్షల 12వేల 644 రేషన్కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో 17లక్షల 03వేల 597 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 14లక్షల 57వేల 095 రేషన్ కార్డులకు, వైఎస్సార్ కడప జిల్లాలో 8లక్షల 37వేల 057 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 6లక్షల 88వేల 719 రేషన్ కార్డులకు, గుంటూరు జిల్లాలో 15లక్షల 47వేల 127 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 12 లక్షల 21వేల 444 రేషన్కార్డులకు, కృష్ణాజిల్లాలో 13లక్షల 47వేల 292 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 10లక్షల 41వేల 729 రేషన్కార్డులకు, చిత్తూరు జిల్లాలో 11లక్షల 88వేల 779 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 9లక్షల 80వేల 384 రేషన్ కార్డు లకు, ప్రకాశం జిల్లాలో 10లక్షల 25వేల 455 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 7లక్షల 88వేల 833 రేషన్ కార్డులకు, నెల్లూరు జిల్లాలో 9లక్షల 33వేల 193 రేషన్ కార్డులు ఉండగా వీటిలో 7లక్షల 06వేల 815 రేషన్కార్డులకు ఉచి తంగా బియ్యం, శనగ లను సరఫరా చేసి నట్టు మంత్రి కొడాలి నాని తెలిపారు.

# విశాఖ లో కరెన్సీ ముఠా గుట్టురట్టు..

**- దొంగ నోట్ల ముఠాను పట్టుకున్న ఎంవీపీ పోలీసులు..**
**- 6 గురు నిందితులను అదుపులోకి తీసుకునట్లు సమాచారం..**
**- ప్రధాన ముద్దాయి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు..**




విశాఖసిటీ : మంగళవారం సుమారు రాత్రి 08:30 గంటలకు ఎంవీపీ పోలీసు వారికి రాబడిన సమాచారం మేరకు మధ్యవర్తులను తీసుకునీ క్రిష్ణ కాలేజ్ గేటు ఎదురుగా ఉన్నటువంటి రోడ్డులో సిఐ పి.రమణయ్య మరియు సిబ్బంది వెళ్లేసరికి అక్కడ కొంత మంది పోలీసులను చూసి పారిపోవుట కు ప్రయత్నించగా అంతట సిఐ రమణయ్య తన సిబ్బంది తో వారిని పట్టుకుని విచారించగా వారి వివరాలు ఇలా ఉన్నాయ్యి 1) బుజ్జల రామస్వామి 2) నాంభారీ నారాయణరావు 3)దమ్మేటి సత్య వెంకట ప్రసాద్ 4)దలాలి యశోద 5)ఇందిలా పృధ్వీరాజ్ 6) మువ్వల ప్రసాద్ వేరు ని విచారించగా వాళ్ల వాళ్లు టర్కీ కి సంబంధించిన చెల్లని కరెన్సీ నోట్లను ఎక్కువ డబ్బులకు మార్చి ఇతరులను మోసం చేయాలి అన్న ఉద్దేశంతో ఈ కరెన్సీ నోట్లను ఎలా చేయాలి ఏమి చేయాలి అని మాట్లాడుకుంటుండగా పట్టుబడి నారు. అంతటా సిఐ రమణయ్య ఆ కరెన్సీ నోట్లను తనిఖీ చేయగా బిటర్కి దేశానికి సంబంధించిన గా తెలిసినవి. మధ్యవర్తుల సమక్షంలో 300 కరెన్సీ నోట్లను మరియు ఏడు సెల్ ఫోన్స్ ను వారి వద్దనుండి సీజ్ చేయడం జరిగినది. వారిని విచారించగా ఈ మార్పిడి చేసి కమిషన్ వస్తుంది అన్న ఆశతో మరియు ఇతరులను మోసం చేసి డబ్బు సంపాదించవచ్చు అన్న దురుద్దేశంతో దుర్బుద్ధితో ఈ విధంగా చేసినట్లు తెలియజేసినారు. వీరందరూ ముఠాగా ఏర్పడి ఈ విధమైనటువంటి మోసాలు చేస్తున్నట్లు ఇన్వెస్టిగేషన్లో తెలియజేశారు. ప్రజలు ఇటువంటి మోసపూరిత మాటలకు చర్యలకు బలి కావద్దని ఈ సందర్భంగా డబ్బు సంపాదన ధ్యేయంగా తప్పుడు మార్గాలు అన్వేషించి వాటికి ఆకర్షితులు కావద్దని తెలియజేసినారు. ముద్దాయిలు పై మోసపూరితమైన ఉద్దేశంతో ఇటువంటి చర్య చేయటంవల్ల చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుట్కాకేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి

-20 లక్షల విలువగల గుట్కా పేకెట్లు,15లక్షల విలువగల యంత్రాలు స్వాధీనం

-నిర్వాహకులపై కేసు నమోదు చేసిన గాజువాక పోలీసులు



వివరాలు తెలుపుతున్న డీసీపీ



స్వాధీనం చేసుకున్న గుట్కా పేకెట్లు, యంత్రాలు.

గాజువాక: గుట్టు చప్పుడు కాకుండా అటోనగర్‌లో గుట్కాలను తయారు చేస్తున్న కేంద్రంపై టాస్క్‌పోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి నిర్వహించిన ఈ దాడులలో సుమారు రూ.17లక్షల విలువగల తయారికి ఉపయోగించిన పోగాకు, పేకేట్లను, రూ. 15లక్షల విలువగల తయారుచేసే యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసారు. గాజువాక ఏసీపి రామాంజనేయరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం......అటోనగ

ర్ ప్రాంతంలో ఒక గోడౌన్‌లో కొంతమంది వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా గుట్కా, ఖైనీలను తయారుచేస్తున్నట్లు డిసిపి రస్తోగి కి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో సుమారు రూ. 17లక్షల విలువగల పొగాకు, పేకేట్లును, తయారుకు ఉపయోగించే 3యంత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటివిలువ మొత్తం రూ. 30లక్షల వుంటుందని తెలిపారు. దీని ముడిసరుకు కర్ణాటక, ఓరిస్సా నుంచి వచ్చినట్లు తెలిసింది. ఆ ముడిసరుకులతో గోకుల్ డిలక్స్, ఏటిఆర్ పోగాకు ప్యాకెట్లు గా తయారు చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. వీటిని ఏ.నారాయణ, వెంకన్న అనే వ్యక్తులు తయారు చేసి చిన్న చిన్న బడ్డీలకు అమ్ముతున్నట్లు తెలిసిందన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గాజువాక సి.ఐ. మల్లేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారని తెలిపారు. ఇదీ ఇలా వుంటే.....గుట్టు చప్పుడు కాకుండా లక్షలలో వ్యాపారం నిర్వహిస్తున్న గుట్కా మాఫియాకు చెందిన వెంకన్న, నారాయణ, వినయ్ లకు అండగా నియోజకవర్గ వైకాపాకు చెందిన పెద్ద తలకాయ హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఆ ఆరుగురికి భారీగా వాటాలు చేరుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇంత బహిరంగంగా నియోజకవర్గంలోని నడుబొడ్డున గుట్కా మాఫియా కోరలు చాస్తున్న ఎవరో ఇచ్చిన సమాచారం అదీకూడా డిసిపి స్థాయిలో సమాచారంమేరకు దాడులు నిర్వహించడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గాజువాక ఎమ్మెల్యే నివాసానికి సమీపంలోని వ్యక్తి వెంకన్న ఈ మాఫియాకు పెద్ద డాన్ అని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ డాన్ గతంలో పెద్ద ఎత్తున గుట్కా వ్యాపారం చేస్తూ అటు నిఘా అధికారులకు, ఇటు మీడియాకి చెందిన కొంతమందితో పాటు వైకాపా పార్టీకి చెందిన పెద్ద తలకాయకు భారీగా చెతులు తడిపి తన సామ్రాజ్యాన్ని విస్తరించుకొని, కోట్లు కూడబెట్టుకున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. అనేక మార్లు కేసులు నమోదు చేసిన, మళ్ళీ మళ్లీ అదే ఫంథాను కొనసాగించడం వెనుక ఆ పెద్దతలకాయ హస్తం ఉన్నట్లు గాజువాకలో గుసగుసలు వినబడుతున్నాయి. అధికార పార్టీకి చెందిన వ్యక్తే ఇటువంటివి ప్రోత్సహించడం పార్టీకి చెడ్డ పేరని పార్టీలోనే గుసగుసలు వినబడుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న గాజువాకలో మాఫియా కోరలు చాచడం విచారకరంమని, ఇటువంటివి పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# ఇళ్ళపట్టాల పంపిణీకి వడివడిగా అడుగులు వేస్తున్న మంత్రి కొడాలి నాని

**7,766 మంది లబ్ధిదారులకు సిద్ధమవుతున్న ప్లాట్‌లు**

గుడివాడ : గుడివాడ పట్టణంలోని పేదప్రజలకు ఇళ్ళపట్టాలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వడివడిగా అడుగులు వేస్తున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పరిధిలో 77 ఎకరాల భూముల్లో నిర్మిస్తున్న 8,912 టిడ్కో గృహ సముదాయానికి అనుబంధంగా రెండు విడతలుగా 181 ఎకరాల భూములను మంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరిగింది. ఈ భూముల్లో 7,766 మంది లబ్ధిదారులకు సెంటు చొప్పున ఇళ్ళపట్టాలను కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. 181 ఎకరాల్లో దాదాపు 100 ఎకరాలకు ఫిల్లింగ్ పనులు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు 3వేల ప్లాట్లకు మార్కింగ్ పనులను పూర్తిచేశారు. ఈ నెల 25వ తేదీలోగా మిగతా ప్లాట్లకు కూడా మార్కింగ్ పనులను పూర్తిచేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ పనులన్నింటినీ ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ వస్తున్న మంత్రి కొడాలి నాని ఈ నెల 25వ తేదీన 7,766 ప్లాట్లను పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల నుండి పేదలకు ఇళ్ళపట్టాలివ్వాలనే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. గత మార్చి 25వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వివిధ సందర్భాల్లో 30లక్షల 68వేల 821మంది లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలను పంపిణీ చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి నిర్ణయించినప్పటికీ అన్నిసార్లూ వాయిదా పడుతూ వచ్చాయన్నారు. ఈ నెల 25వ తేదీన డి-ఫామ్ ఇస్తూ ఇంటి పట్టాలను పంపిణీ చేయనున్నామన్నారు. అదే రోజున 15.10లక్షల ఇళ్ళనిర్మాణం కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. గుడివాడ పట్టణంలో 7,766 మంది లబ్ధిదారుల కోసం 181 ఎకరాల భూమిని సేకరించామని, ఈ నెల 10వ తేదీలోగా ప్లాట్ల గుర్తింపు పూర్తవుతుందన్నారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులుండే వారికి కూడా ఇళ్ళపట్టాలను కేటాయిస్తామన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకుంటే విచారణ జరిపి 90రోజుల్లో ఇంటి పట్టాను కేటాయించడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం తొలి దశలో చేపట్టే ఇళ్ళనిర్మాణంలో భాగంగా ఒక్కో ఇంటిని రూ.1.80లక్షలతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.



**గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పరిధిలోని టిడ్కో గృహ సముదాయానికి అనుబంధంగా కొనుగోలు చేసిన 181 ఎకరాల భూములను పరిశీలిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)**

పేదప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం పడదన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన పూర్తి సామాగ్రిని సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా సరఫరా చేశ్తారన్నారు. క్వాలిటీ విషయంలో రాజీపడవద్దని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జరాఈ చేశారన్నారు. దగ్గరుండి పేదలకు ఇళ్ళను 18నెలలో పూర్తిచేసి ఇస్తామన్నారు. 2021 డిసెంబర్‌లో మరో 13లక్షల ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించి 2023 జూన్ నాటికి పూర్తి చేస్తామని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# వారాంతపు లక్ష్యంతో ప్రగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : వారాంతపు లక్ష్యంతో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తహశీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బి.టి.రోడ్లు, సి.సి.రోడ్లు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ల నిర్మాణం తదితర ఇంజనీరింగు పనులపై మండలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక కొరత లేదని, సిమ్మెంటు కొరత లేదని తెలిపారు. ముఖ్యంగా ఉపాధిహామీ పనులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. కాంట్రాక్టర్లందరూ పనులను ప్రారంభించాలన్నారు. ప్రతీ మండలానికి ఇద్దరు ఎ,ఇలను ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో వారానికి ఒక కిలో మీటరు చొప్పున రహదారి నిర్మాణం చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ల సమన్వయంతో పనులు చేయాలన్నారు. డి.ఇ.ల వారీగా లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఇసుక కొరతను అధిగమిం చడానికి గాను దగ్గరలో వున్న ఇసుక రీచ్ ల నుండి తీసుకోవాలన్నారు. డి.ఇ.లు ఇసుక రీచ్ ల నుండి ప్రతీ రోజు వంద టన్నుల ఇసుకను తీసుకోవాలన్నారు. ఇసుకకు సంబంధించిన సమస్యలకు గాను అప్పల నాయుడు నెం. 7993357559 ను సంప్రదించాలని తెలిపారు. సి.సి. రోడ్ల నిర్మాణానికి మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పనులు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతంలో బి.టి రోడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను నియమించడం జరిగిందని, వారి సహకారం తీసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు వేగవంతం కావాలన్నారు. నిర్మాణాలు లింటల్ స్థాయికి రావాలన్నారు. ముఖ్యమంత్రి భవన నిర్మాణాలపై శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. నిర్ధుష్ట ప్రణాళికతో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీధర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కుర్మారావు, పంచాయితీ రాజ్ ఎస్.ఇ. కె.భాస్కర్, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఇ. శ్రీనివాసరావు, డి.ఇ.లు, ఎ.ఇ.లు తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి : ఎస్.మల్లిబాబు

పెద్దాపురం : పెద్దాపురం డివిజన్ కు సంబంధించి పెండింగులో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు ఆదేశించారు. ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ లోని 12 మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు, ఎంపిడిఓలతో ఎస్సి, ఎస్టీ లపై జరుగుతున్న అత్యాచార కేసులు మరియు బాధితులకు అందవలసిన ఆర్థిక సహాయము, పునరావాసములపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధితులకు అందవలసిన సహాయం సకాలంలో అందేటట్లు చూడాలని అన్నారు. అలాగే అట్రాసిటీ కేసులకు సంబంధించి అసలైన బాధితులను గుర్తించి

నష్ట పరిహారం, పునరావాసాలకు మండల అధికారులు సిఫారసు చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలపై వెంటనే తగు చర్యలు తీసుకుని, చర్యలకు సంబంధించిన నివేదికను పూర్తి సమాచారంతో ఆర్డీవో కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో పెండింగులో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత తహసీల్దార్ లతో చర్చించడం జరిగింది. ఈ నెల 10 వ తేదీలోపు ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన పనులు పూర్తి చేయాలి నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25 న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనుందని ఆర్డీవో అన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన పనులు ఈ నెల 10 తేదీకల్లా పూర్తి చేసి, పంపిణీకి సిద్ధం చేయాలని తెలిపారు. లబ్దిదారులకు మంజూరైన స్థలాన్ని సంబంధిత వాలంటీర్లచే చూపించి మ్యాచింగ్ బ్యాచింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా లబ్దిదారులకు సంబంధించిన జియో ట్యాగింగ్ పై మండల అధికారులకు ఈ సమావేశంలో ఆర్డీవో సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పెద్దాపురం తహశీల్దార్ బి.శ్రీదేవి, ఎంపిడిఓ రమణారెడ్డి, డివిజన్ లోని మండలాల తహసీల్దార్ లు, ఎంపిడివోలు, డిప్యూటీ తహశీల్దార్ రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు

ముందస్తు చర్యలు చేపడుతున్న పోలీసు అధికారులు..
ఏఓబి లో భారీ బలగాలు.. బిక్కుబిక్కుమంటూ గిరిజనులు..



పాడేరు : విశాఖ ఏజెన్సీ మారుమూల ప్రాంతాలను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను, ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలను, ఇప్పటికే ఆంధ్ర ఒరిస్సా పోలీసు బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాల లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ అధికారులు తెలియజేస్తున్నారు. పోలీసుల వ్యూహాలను ఎదుర్కొనేందుకు మావోయిస్టులు వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో మావోయిస్టులు వారోత్సవాలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు అతికించారు. బుధవారం ఉదయం స్థానిక పోలీసులు ఎస్సై శ్రీనివాస్ తో కలిసి పాడేరు పట్టణంలో కాటన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానితుల వివరాలను సేకరించి వారిపై నిఘా ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా బుధవారం నుండి 8వ తేదీ వరకు జరగబోయే మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు ఏవోబీ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల గిరిజనులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కు మంటూ జీవనం కొనసాగించవలసిందే.?

విశాఖ మన్యంలో రెడ్ ఎలర్ట్

బుధవారం నుంచి వారం రోజులు మావోయిస్టు పిఎల్‌జిఏ వారోత్సవాలు మొదలైంది.మావోయిస్టు హిట్ లిస్ట్ లో ఉన్న నేతలకు మైదాన ప్రాంతాలకు వెళ్లాలని పోలీసుల నోటీసులు జారీచేశారు.విశాఖ ఏజెన్సీ తోపాటు సరిహద్దు ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాల మోహరింపు చర్యలు చేపట్టారు. వారోత్సవాలు విజయవంతం చేయాలంటూ కరపత్రాలు మావోయిస్టులు అతికించరని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. మావోయిస్టుల వ్యూహాలను ఎదుర్కునేందు సిద్ధంగా ఉన్నామని పోలీసుల అధికారులు తెలిపారు.

# జిల్లాలో కోవిడ్-19 వాక్సిన్ పంపిణీకి సన్నద్ధత కావాలి

## యాక్షన్ ప్లాన్ తయారు గావించాలి

## - మొదటి దశలో హెల్త్ కేర్ వర్కర్లు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీలు, ఎ.ఎన్.ఎమ్‌లకు..

## - జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో కోవిడ్ -19 వాక్సినేషన్ ప్రక్రియకు సన్నద్ధత కావాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ ను తయారు గావించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను అదేశించారు బుధవారం ఉదయం మొట్టమొదటి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇమ్యునైజేషన్ కమిటి (DTFI) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలక్టరు ఛాంబరులో సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కోవిడ్ -19 వ్యాక్సిన్ ను మొదటి దశలో హెల్త్ కేర్ వర్కర్లు, అంగన్ వాడిలు, ఆశా వర్కర్లు , ఎ.ఎన్.ఎమ్.లకు చేయడం జరుగుతుందన్నారు. 50 ఏళ్ల వయస్సు దాటిన వారికి, కోమార్బిడిటీస్ వున్న 50 ఏళ్ల వయస్సులోపు వారికి ప్రాధాన్యత యిచ్చి వాక్సినేషన్ చేయబడుతుందన్నారు. జిల్లాలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ డేటాబేస్ తయారు గావించాలని, వాక్సిన్ స్టోరేజి పాయింట్లను గుర్తించి సిద్దంగా వుంచాలని, జిల్లాలో వ్యాక్సినేషన్ ప్రక్రియకు రూట్ మ్యాప్ తయారు చేయాలని అధికారులను అదేశించారు. శానిటరీ వర్కర్లు, అంబులెన్స్ డ్రైవర్లు(104,108), ఆసుపత్రులలో పనిచేస్తున్న టెక్నిషియన్లు, పరిపాలన సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్, యం.బి.బి.ఎస్ డాక్టర్లు, స్పెషలిస్టు డాక్టర్లు తదితరులందరి డేటా సిద్ధంగావించాలని డి.యం.హెచ్.ఒ.కు ఆదేశించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సి.డి.పి.ఒ.లు, సూపర్ వైజర్లు , అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్లు, పంచాయతీరాజ్ శాఖలో స్వీపర్లు, విలేజ్ వాలంటీర్లు,ల్ల జి.వి.యం.సి. మరియు నర్సీపట్నం,యలమంచిలి మున్సిపాలిటీలలో స్వీపర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఇనస్పెక్టర్లు నుండి ఉన్నత స్థాయి వరకు సిబ్బంది, వీరందరి వివరాలు, సంఖ్యతో పాటు డేటా బేస్ తయారు గావించాలాన్నారు. ఇందుకు కావలసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్లు తదితర మౌలిక సదుపాయలతో వివరాలతో నివేదికను తయారుగావించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున స్టోరేజి పాయింట్లను (గోడౌన్ లు) గుర్తించాలన్నారు. ఇందుకుగాను రీజనల్ స్టోరేజి పాయింట్లు, జిల్లా స్టోరేజి పాయింట్లను వేరువేరుగా గుర్తింపు చేయాలని జాయింట్ కలెక్టరు ఎ.అరుణ్ బాబు(ఆసరా)ను ఆదేశించారు. తదుపరి వాక్సిన్ జిల్లా వ్యాప్తంగా రవాణా కు ప్రణాళకను తయారు గావించాలన్నారు.ఈ విషయముపై విస్తృత స్థాయి సమావేశము సోమవారం నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశంలో జె.సి. అరుణ్ బాబు, జె.సి.3 గోవిందరావు, డి.ఎం.హెచ్.ఒ.డా.పి.ఎస్.సూర్యనారాయాణ,ఎ.ఎం.సి. ప్రిన్సిపాల్ డా.సుధాకర్, పి.డి. డి.ఆర్.డి.ఎ. విశ్వేశ్వరరావు, డి.ఇ.ఒ.లింగేశ్వరరెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి. సీతామహలక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అప్పులతో నవరత్నాల అమలు : సోము వీర్రాజు



విజయవాడ: అభివృద్ధి ఒక్కటే తమ పార్టీ నినాదమని, ప్రధాని మోదీ శ్వాస, ధ్యాస కూడా అదేనని ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. తమది సకల జనుల పార్టీ అని.. ప్రాంతీయ పార్టీల మాదిరిగా రాగద్వేషాలు ఉండబోవని చెప్పారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం వెనుకా కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులే ఉన్నాయన్నారు. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటోందని సోమువీర్రాజు ఆరోపించారు. ప్రభుత్వం అప్పులు చేసి నవరత్నాలు అందిస్తోందని ఆక్షేపించారు. విద్య, వైద్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి.. ఇలా 35 అంశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందుతున్నట్లు చెప్పారు. వైకాపా, తెదేపా రెండూ అంటకాగే పార్టీలని ధ్వజమెత్తారు. అమరావతి విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరుతున్న వారంతా విజయవాడ, అమరావతి చుట్టూ జరుగుతున్న అభివృద్ధిని చూడాన్నారు. అమరావతే రాజధానిగా కొనసాగుతుందని సోమువీర్రాజు స్పష్టం చేశారు.

# విత్తనం కొనుగోలు దగ్గర నుండి పంటను విక్రయించే వరకు రైతుకు తోడుగా ఉంటున్నాం

## - మార్కెట్ కమిటీలు రైతులకు మేలు జరిగేలా చూడాలి

## - 9న గుడివాడ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, విత్తనం కొనుగోలు దగ్గర నుండి పండిన పంటను విక్రయించే వరకు రైతుకు తోడుగా ఉంటున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని నందివాడ మండలం రామాపురం మాజీ సర్పంచ్ మొండ్రు వెంకటేశ్వరరావు, గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తోట నాగరాజు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 9వ తేదీన గుడివాడ మార్కెట్ యార్డ్‌లో జరిగే మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంపై మాట్లాడారు.

మాజీ సర్పంచ్ మొండ్రు వెంకటేశ్వరరావు, తోట నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి కొడాలి నాని అధ్యక్ష తన జరిగే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యఅతిథులుగా మచిలీ పట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా ఎమ్మెల్యేలు కొలుసు పార్ధసారథి, వల్లభనేని వంశీమోహన్, కైలే అనిల్‌కుమార్, కొక్కిలిగడ్డ రక్షణనిధి విచ్చేస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మొండ్రు సునీత, వైస్‌చైర్మన్‌గా తోట నాగరాజు, డైరెక్టర్లుగా నున్నా నాగేశ్వరరావు, కలపాల కిరణ్‌కుమార్, మసిముక్కు కాటంరాజు, అబ్దుల్ హబీబ్, నెరుసు గంగాధరరావు, సముద్రాల వెంకట జగ్గారావు, అడపా జగదీష్, ఓలేటి ఉషారాణి, దాసరి ఝాన్సీబాయి, చుక్కా నాగలక్ష్మి, ఈడే శివనాగలక్ష్మి, దాసరి ప్రియాంక, అవుటపల్లి నాగలక్ష్మి, పొట్లూరి మురళీధర్‌లు నియమితులయ్యారు.

అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడు తోందన్నారు. ప్రభుత్వం వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్ పథకం కింద 2020-21 ఖరీఫ్ వరకు రూ.11,981కోట్లు రైతుల ఖాతాల్లో డీబీటీ ద్వారా నగదు బదిలీ చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు పెట్టిన బాకీలు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.1,073కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.409.15కోట్లు ఇచ్చామన్నారు. 2014-19 మధ్య గత ప్రభుత్వం రూ.12,700కోట్లు రుణమాఫీకి చెల్లింపులు చేస్తే తమ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే రూ.13,463కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# విశాఖలో యువతిపై కత్తితో దాడి






విశాఖపట్నం: గత నెలలో గాజువాకలో యువతి హత్యోదంతం మరువక ముందే విశాఖలో మరో ఘాతుకం చోటు చేసుకుంది. స్థానిక థాంసన్ స్ట్రీట్ వద్ద ఓ యువతి మెడపై శ్రీకాంత్ అనే యువకుడు కత్తితో దాడి చేశాడు. సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న యువతి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఈ దాడికి పాల్పడ్డాడు. యువతిపై దాడి తర్వాత శ్రీకాంత్ కూడా గాయపరుచుకున్నాడు. తీవ్రంగా గాయపడిన యువతి, యువకుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రేమించానంటూ శ్రీకాంత్ వేధించాడని, పెళ్లికి అంగీకరించక పోవడంతోనే దాడి చేశాడని యువతి కుటుంబ సభ్యులు తెలిపారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



***విశాఖపట్నం డిఎంఅండ్హెచ్ఓ ఆఫీస్ ముందు నిరసన తెలియజేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడెర్స్ ఉద్యోగులు.ఈ సందర్భంగా ఉద్యోగులు కౌన్సిలింగ్ నిర్వహించాలని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆలేఖ్య, అరుణ, సౌజన్య, వెన్నెల,హరిత, దేవి, ప్రజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.***

# ఏపీలో 7వేలు దాటిన కరోనా మరణాలు

## బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మరణాలు 7వేలు దాటాయి. గడిచిన 24 గంటల్లో కొవిడ్ బారినపడి ఏడుగురు బాధితులు మరణించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు మృతిచెందిన వారి సంఖ్య 7,003కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 56,988 నమూనాలను పరీక్షించగా 663 మందికి కరోనా నిర్ధారణ అయింది. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 8,69,412కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 1,159 మంది కొవిడ్ నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం రాష్ట్రంలో 6,924 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,01,66,696 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

# నూతన పన్ను అమలుపై అవగాహన కలిగియుండాలి

## - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా నగర పరిధిలో త్వరలో అమలు చేయబోయే నూతన ఆస్తి పన్ను మదింపు విధానాలపై వార్డు పరిపాలనా కార్యదర్శి మొదలుకొని రెవెన్యూ విభాగంలో పనిచేసే సిబ్బంది అధికారులకు పూర్తి అవగాహన కలిగియుండాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన పేర్కొన్నారు. బుధవారం, వి.ఎమ్.ఆర్.డి.ఏ చిల్డ్రన్ ఎరేనా థియేటర్ లో జివిఎంసి ప్రధానాధికారులు, రెవెన్యూ విభాగపు అధికారులు, సిబ్బంది, వార్డు పరిపాలనా కార్యదర్శులతో ఆస్తి పన్ను సంస్కరణలు, సచివాలయ వ్యవస్థ క్రమబద్ధీకరణ విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను పెంపు అనేది ప్రజలపై భారం కాదని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆస్తి పన్ను విధింపు అమలును ఒకే విధానంలో జాతీయ స్థాయిలో ఉండే విధంగా, స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘ నిధులు విడుదల మొదలగు సంస్కరణలు అమలుపరచడానికి నూతన ఆస్తిపన్ను మదింపు విధానాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు సూచనలు జారీ చేసిందన్నారు. కావున, ఈ విదానం అమలుపరచడానికి రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న ప్రతీ అధికారి మరియు సిబ్బంది ముందుగా అవగాహన ఏర్పరుచుకోవాలి, పన్ను లెక్కింపు విధానాన్ని పలుమారులు పరిశీలించుకోవాలని, ఈ విధానంపై వార్డు పరిపాలనా కార్యదర్శుల నుండి రెవెన్యూ విభాగాపు ఉన్నతాధికారుల వరకు నిరంతరం చర్చించుకోవాలని అప్పుడే ప్రజలకు అర్థమయ్యేటట్లు చెప్పగలుగుతామని సిబ్బందికి హితవు పలికారు. ప్రభుత్వం సూచించిన కాలపట్టిక(షెడ్యూల్)నకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసి ఆయా జోనల్ లో నూతన విధానంలో ఆస్తి పన్ను మదింపుకు సిద్ధంగా ఉండాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. తదుపరి, వార్డు సచివాలయ ఏర్పాట్లుపై చర్చిస్తూ జోనల్ పరిధిలోగల సచివాలయ రేషనలైజేషణ్ ప్రక్రియ ఒకేలాగ ఉండే విధంగా మ్యాప్పింగ్ తయార్ చేసి గురువారం నాటికి ఆయా జోనల్ లో పనిచేస్తున్న రెవెన్యూ అఫీసర్సు, ఏ.సి.పి., జోనల్ కమిషనర్ మొదలైన వారు సంతకాలు వేసి శుక్రవారం నాటికి ప్రధాన కార్యాలయమునకు సమర్పించాలని ఆదేశించారు. ఈ రేషనలైజేషణ్ చేసేటప్పుడు ఆయా సచివాలయ పరిధిలో ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా నాలుగు వేల జనాభాతో మ్యాప్పింగ్ చేయాలని, ఒక సచివాలయంలో ఎక్కువుగా మరో సచివాలయంలో తక్కువుగా గృహ సముదాయాలు లేకుండా చూడాలని ఆదేశించారు. సచివాలయ క్రమబద్ధీకరణపై చీఫ్ సిటీప్లానర్ సూచించిన విధంగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.



వార్డు పరిపాలనా కార్యదర్శులు నుండి జోనల్ కమిషనర్లు స్థాయి వరకు ప్రజల వద్ద నుండి వివిధ పోర్టల్స్ ఇ.అర్.పి., స్పందన, మున్సిపల్ పరిపాలన, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. ద్వారా స్వీకరించిన ప్రజా సేవల దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో(ఎస్.ఎల్.ఏ.కాలం) పరిష్కరించాలని, కాలపరిమితి దాటి (బి.ఎస్.ఎల్.ఏ.) పరిష్కారానికి తావివ్వకూడదని అందరినీ ఆదేశించారు. ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం అయితే సిటిజన్ చార్టు నిబందనలకనుగుణంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఇంకా ఈ అంశాలపై జోనల్ కమిషనర్లు చర్చించగా, వారి అనుమానాలను అదనపు కమిషనర్ ఆషాజ్యోతి, సి.సి.పి. విద్యుల్లత వివరణ ఇచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆషా జ్యోతి, సి.సి.పి. విద్యుల్లత, సి.ఎం.ఓ.హెచ్. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, పర్యవేక్షక ఇంజనీరు రాజా రావు, డి.సి.(అర్.) రమేష్ కుమార్, అందరు జోనల్ కమిషనర్లు, నీటి సరఫరా విభాగపు ఇంజనీరింగు అధికారులు, రెవెన్యూ అధికారులు, వార్డు పరిపాలనా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com